


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 131 | వెల : 4 | శనివారం 26 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## అమరావతికి రండి..
## మోడీకి చంద్రబాబు ఆహ్వానం..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకు నే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటు ందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖు స్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖు స్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నా రు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి



- ☛రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- ☛అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో

# శాంతిభద్రతలపై రాజీలేదు

## - డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**కాకినాడ,ఏప్రిల్ 25:** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమ కార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు సారథ్యం లో పిఠాపురం నియోజ కవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మంతా

వివరాలు 2లో



# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ☛ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- ☛శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవా దాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్

వివరాలు 2లో

# పాక్ హ్యాకర్ల పన్నాగం

## - ఆర్మీ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్




**న్యూఢిల్లీ,ఏప్రిల్25:** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో భారత ప్రభు త్వం కీలక నిర్ణయా...

వివరాలు 2లో

# నేటి పాదయాత్ర.. విజయయాత్ర కానుంది



**సిద్దిపేట అర్బన్:** నాడు లంకలో రావణుని అరాచకాలు అరికట్టడానికి రామదండు కదిలితే ..నేడు తెలంగాణలో రేవంత్ సర్కారు అరాచకాలను ఎదిరించడానికి గులాబీ దండు కదిలిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్‌ఎ తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని రంగదాంపల్లి అమరవీరుల స్తూపం నుండి వరంగల్ సభకు వెయ్యి మంది విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర కార్యక్రమానికి బయలుదేరే ముందు అమరవీరులకు నివాళు లర్పించి జెండా ఊపి పాదయాత్రను ఆయన ప్రారంభించారు. అంతకుముందు కాశ్మీర్ పెహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అభినాభావ సంబంధం ఉందన్నారు. 2001లో బిఆర్‌ఎస్ ప్రారంభమైన తెలంగాణ ఉద్యమానికి కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్దిపేట ప్రాంతం తెలంగాణకు పేగు బంధంగా

వివరాలు 2లో

- ●నాడు రామదండు.. నేడు గులాబీ దండు
- ●రేవంత్ సర్కార్ అరాచకాలను ఎదిరించడానికి గులాబీ దండు కదిలింది
- ●కాంగ్రెస్ మోసపూరిత, అబద్ధపు హామీలను పాదయాత్రలో ప్రజలకు వివరించాలి
- ●పదేళ్ల మా పాలనలో అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శం
- ●బిఆర్ఎస్ పార్టీ రథోత్సవం కోసం సిద్ధిపేట నుండి 1500 మంది పాదయాత్ర
- ●తెలంగాణ ఉద్యమానికి, సిద్ధిపేటకు అభినావభావ సంబంధం
- ●ఈ పాదయాత్ర కాంగ్రెస్‌కు చెంపపెట్టు కావాలి
- ●మాజీ మంత్రి, ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



**బెంగళూరు,ఏప్రిల్ 25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదా బాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్‌ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు.

వివరాలు 2లో



## ఉగ్రదాడికి నిరసనగా
# కొవ్వొత్తుల ర్యాలీ

### - ర్యాలీలో పాల్గొన్న సిఎం తదితరులు

**హైదరాబాద్,ఏప్రిల్25** :పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకో వాలని భారత్ ముక్తకంఠంతో నినది స్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన

వివరాలు 2లో



# పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలి

## - ప్రకటన విడుదల చేసిన డిజిపి

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## శాంతిభద్రతలపై రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయ డానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం అభివృద్ధికి రూ.100 కోట్లు-మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## పాక్ హ్యాకర్ల పన్నాగం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటోంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సింధు జలాల సరఫరాను కూడా నిలిపివేసింది. భారత్ తీసుకునే నిర్ణయాలతో పాకిస్తాన్ అతలాకుతలం అవుతోంది. అయితే ఇంత జరుగుతున్నా పాకిస్తాన్‌కు మాత్రం బుద్ధిరావటం లేదు. పాడు పనులు చేస్తూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన కొందరు హ్యాకర్లు .. ఆర్మీకి చెందిన కాలేజీ వెబ్ సైట్‌ను హ్యాక్ చేశారు. ఆర్మీ వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ-కి చెందిన ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్ సైట్‌ను పాకిస్తాన్‌కు చెందినట్లు-గా భావిస్తున్న కొందరు హ్యాకర్లు హ్యాక్ చేశారు. అంతేకాదు.. ' యూ ఆర్ హ్యాక్డ్ ' అంటూ వెబ్ సైట్ హోం పేజీలో ఓ మెసేజ్‌ను కూడా వదిలారు. అందులో 'టీ-మ్ ఇంసేన్ పాక్' అని ఉంది. ఆర్మీ వర్గాలు అప్రమ త్తం అయ్యాయి. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీ-ం సాయం తీసుకుంటామని స్పష్టం చేశాయి. గతంలోనూ టీ-మ్ ఇంసేన్ పాక్ గ్రూపు సైబర్ దాడులకు పాల్పడినట్లు- తెలు స్తోంది. భారత ప్రభుత్వ, ఇతర వెబ్ సైట్లను హ్యాక్ చేయడానికి ఈ గ్రూపు ప్రయత్నించింది. 2023 జీ20 సమ్మిట్ సమయం లోనూ ప్రభుత్వ వెబ్ సైట్‌ను టార్గెట్ చేసినట్లు- తెలుస్తోంది. తరచుగా సైబర్ దాడులకు పాల్పడుతూ విఫలం అవుతూ వస్తోంది.

## సెలవులతో యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ

**యాదగిరిగుట్ట,ఏప్రిల్25:** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం లో భక్తుల రద్దీ బాగా పెరిగింది. సెలవుల కారణంగా భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీంతోఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేసవి సెలవుల దృష్ట్యా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శ నానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్ ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తుగా దేవస్థానం తమ భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

## కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం

### - నివాళి అర్పించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా, ముఖ్యంగా పిఎస్‌ఎల్వీ, జీఎస్‌ఎల్వీ ప్రయోగాల్లో ఆయన పోషించిన పాత్ర దేశం మరిచిపోదని సిఎం పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్యూ వైస్ ఛాన్సలర్‌గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా అనేక పదవుల్లో విశేష సేవలు అందించిన డాక్టర్ కస్తూరి రంగన్ మృతి దేశానికి లోటని, ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని సిఎం రేవంత్ ప్రార్థించారు. వారి కుటు-ంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతిని తెలియజేశారు.

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం

## పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకు లను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

### ● ప్రకటన విడుదల చేసిన డిజిపి



**హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మంత్రి పొంగులేటి పిఎల పేరుతో వసూళ్లు

### ● ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్25:** ఈజీమనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరికొందరేమో పొలిటికల్ లీడర్స్ ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటి-కై-నా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఏ) ల మని చెప్పి అమాయకులను



మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( 34), మచ్చ సురేష్ ( 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 /040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా

## నేటి పాదయాత్ర.. విజయయాత్ర కానుంది

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. ఈ పాదయాత్ర రానున్న రోజుల్లో పార్టీ అధికారంలో రావడానికి విజయ యాత్రగా కాబోతుందని జోస్యం చెప్పారు. 14 ఏళ్ల ఉద్యమం, 10 ఏళ్ల ప్రభుత్వం ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం ఏ పాత్ర అయినా బిఆర్‌ఎస్ తెలంగాణ పక్షమే నన్నారు. పదేండ్ల తమ పాలనలో అభివృద్ధి, సంక్షేమాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో, తలసరి ఆదాయంలో, జిఎస్‌డిపిలో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపామని అన్నారు. డాక్టర్ల తయారీలో కూడా తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రారంభించిన పథకాలు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిచెప్పిన మోసపూరిత మాటలు, అబద్ధపు హామీలు ప్రజలకు అర్థమవుతున్నాయని అన్నారు. ఓడినా, గెలిచినా ప్రజల పక్షాన, ప్రజల మధ్యలో ఉండి కొట్లాడే పార్టీ బిఆర్‌ఎస్ మాత్రమేనన్నారు. ఈ పాదయాత్ర కాంగ్రెస్‌ఉ చెంపపెట్టు కావాలన్నారు. మూడు రోజులపాటు 70 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గులాబీ దండు రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి కదిలిందని అన్నారు. ఈ పాదయాత్ర విజయవంతం చేయడానికి అందరూ క్రమశిక్షణతో ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా నడవాలని, ఎవరికి చిన్న ప్రమాదం కానీ గాయం కానీ జరిగితే తన గుండె బాధపడుతుంది కాబట్టి అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నానని అన్నారు. పాదయాత్రలో ప్రజలకు కాంగ్రెస్ అరాచకాలను వివరించాలని అన్నారు. గ్రామాల వారీగా, మండలాల వారీగా, పట్నాల వారీగా టీములు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. అన్ని వసతులను ఏర్పాటు చేపి కంటికి రెప్పలా చూసుకునేందుకు పార్టీ సీనియర్ నాయకులు పర్యవేక్షిస్తునే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు, పూజల వేంకటేశ్వర్లు, కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, వంగ తిరుమల్ రెడ్డి, మేర్గు మహేష్, రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జువ్వన కనకరాజు, గ్యాధరి రవి, నాగుల ప్రశాంత్, సద్ది నాగరాజు రెడ్డి, బర్ల మల్లికార్జున్, పాల సాయిరాం, గోవిందారం రవి, మరుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై క్యాబినెట్‌లో చర్చిస్తాం: ఉత్తమ్



**హైదరాబాద్, ఏప్రిల్25:** ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ అందజేసిన నివేదికపై మంత్రివర్గంలో చర్చిస్తామని సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. నివేదికపై సమగ్రమైన అధ్యయనం చేస్తామని వెల్లడించారు. క్యాబినెట్‌లో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని వివరించారు. అదేవిధంగా ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలకు బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, ఏ ఒకరినీ ఉపేక్షించేది లేదని తెలిపారు.

## వడదెబ్బతో రైతు మృతి

### ● పెద్దపల్లి జిల్లా నర్సింహులపల్లిలో విషాదం

**ధర్మారం, ఏప్రిల్ 25:** కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబెట్టిన అనంతరం ఇంటికి వెళ్తుండగా వడదెబ్బతో ఓ రైతు మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింహులపల్లిలో జరిగింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు



కుమ్మరికుంట రాజయ్య (69) గ్రామ శివారులో కొనుగోలు కేంద్రంలో పోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టేందుకు శుక్రవారం మధ్యాహ్నం సైకిల్‌పై వెళ్లాడు. వడ్లను నేర్పిన అనంతరం ఎండలో ఇంటికి తిరుగు ప యనమయ్యాడు. మార్గంమధ్యలోనే రాజయ్య తీవ్ర అస్వస్థతకు గురై పడిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స కోసం పెద్దపల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు రాజయ్య అప్పటికే మృతిచెందినట్టు తెలిపారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శీలం లక్ష్మణ్ వివరించారు.

## రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించండి



### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్/ఇల్లందకుంట, ఏప్రిల్ 25 :** ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇల్లందకుంటలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని అడిగి కేంద్రానికి వచ్చిన ధాన్యం, సన్న రకాలు, కల్పిస్తున్న సౌక ్ర్యాలు తెలుసుకున్నారు. అనంతరం ధాన్యంలో తేమశాతం స్వయంగా పరిశీలించారు. నిర్వా హకులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రాణి,కేంద్రఇన్చార్జి అశోక్ తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

**చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి ప్రభుత్వ ఔషధాలను అర్హులకు అందించాలి శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్/ఇల్లందకుంట, ఏప్రిల్ 25 :** ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శుక్రవారం సభలో కలెక్టర్ మాట్లాడారు. రూ.40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచితంగా అందిస్తున్నామని మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్, ట్యూమర్ వంటి ప్రమాదకర వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స పొందితే నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు వైద్య సహాయం ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ పొందవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇల్లందకుంటలో ఏడుగురు చిన్నారులు తక్కువ ఎత్తుతో, 9 మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిపారు.అబా కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రైవేటు కంటే నాణ్యమైన ఔషధాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని.. వీటిని అర్హులకు చేరవేయాలని వైద్య సిబ్బందిని, ఆశ వర్కర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరం వద్దకు వెళ్లి కలెక్టర్ పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, పర్వీన్, తహసీల్దార్ రాణి , అధికారులు తదితరులు ఉన్నారు.

## దత్తత తల్లిదండ్రులకు ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్



**కరీంనగర్, ఏప్రిల్ 25** మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీం నగర్ శిశు గృహలో పెరుగుతున్న ఆరు నెలల శిశువును పూనేకు చెందిన దంపతులు రెండు నెలల క్రితం దత్తత తీసుకున్నారు. దత్తత తల్లిద ండ్రులకు దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం

**రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ అందరికీ కనబడేలా భూముల వివరాలుఅవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్/ఇల్లందకుంట, ఏప్రిల్ 25** నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు. కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు. ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు. కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు.ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డీఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



**కరీంనగర్, ఏప్రిల్ 25** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యల వల్ల అమాయక ప్రజలు, పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఉగ్రవాదులను కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందినదని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మర్రి వెంకటస్వామి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, పిట్టల సమ్మయ్య, బీర్ల పద్మ, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బ్రామండ్ల పెల్లి యుగేందర్, బోనగిరి మహేందర్, నలువాల సదానందం, సాయవేణి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ



**కరీంనగర్, ఏప్రిల్ 25 :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భముగా శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సుధ మేడం మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులైన దోమల ద్వారా సంభవించే వ్యాధులు రాకుండా ఉండుటకు దోమలను పుట్టనివ్వద్దు కుట్టనివ్వద్దు అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం, మలేరియా నివారణ మరియు మరణాల సంఖ్యను తగ్గించడం అని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తముగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "మలేరియా ప్లాస్మోడియం" అనే పరాన్నజీవి ద్వారా మలేరియా వస్తుందని, ముఖ్యముగా ఆడ అనాఫిలస్ దోమ కుట్టడము ద్వారా మలేరియా వ్యాధి వస్తుందని తెలిపారు. ఆడ అనాఫిలస్ దోమలు మంచి నీటి వనరులలో పెరుగుతాయని తెలిపారు. కావున ఇంటి పరిసర ప్రాంతాలలో కూలర్లు, డ్రమ్ములు, పాత టైర్లు మొదలగువాటిలో నీటి నిల్వలు లేకుండా చూడటం ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించడం ద్వారా మరియు దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకొనడము ద్వారా మలేరియా వ్యాధి రాకుండా అరికట్టవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవమును కొత్త థీమ్ తో జరుపుకుంటున్నామని ఈ 2025 సంవత్సరములో తిరిగి పెట్టుబడులు పెట్టడం, తిరిగి ఊహించడం తిరిగి ప్రేరేపించడం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల్, సబ్ యూనిట్ అధికారి రామనాథం, ఎన్ హెచ్ఎం డిపిఓ స్వామి, హెల్త్ ఎడ్యుకేటర్ కైక, సూపర్వైజర్స్ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ మహా వంశ వృక్షం" పుస్తకావిష్కరణ



**హైదరాబాద్, ఏప్రిల్ 25,(న్యూస్9):** బీసీ వెల్ఫేర్ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ "గౌడ మహా వంశ వృక్షం" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల మొగిలి గౌడ్ రచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ పుస్తకం బలహీన వర్గాల యువతకు చైతన్యం కలిగించేదిగా ఉంటుందని, రాజ్యాధికారం కోసం పోరాటం చేయాల్సిన మార్గాన్ని చూపించేదిగా అభివర్ణించారు. రాజ్యాంగసభలలో ప్రాతినిధ్యం ద్వారా మాత్రమే తమ వర్గానికి సేవ చేసే అవకాశం కలుగుతుందన్నారు.పుస్తక రచయిత డాక్టర్ మాచర్ల మొగిలి గౌడ్కు మంత్రి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ హాస్టల్ అధ్యక్షులు చక్రవర్తి గౌడ్, ప్రొఫెసర్లు పదాల ప్రసాద్, నరేందర్ బాబు, గౌడ కంఠం మ్యాగజైన్ ఎడిటర్ సిద్దులు గౌడ్, మిట్టపల్లి విజయ్ గౌడ్, రవీందర్ గౌడ్, కనకరాజు గౌడ్, విజయరాం,నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చెయ్యకుంటే బిజెపిని తరిమికొట్టుడే.

### జిల్లా కార్మిక సంఘాల సదస్సు హెచ్చరిక



**కరీంనగర్, ఏప్రిల్ 25** బద్దం ఎల్లారెడ్డి భవన్ లో కరీంనగర్ జిల్లా కార్మిక సంఘాల జిల్లా సదస్సు ఏఐటీయూసీ, సిఐటియు, బి ఆర్ టి యు, టి ఎన్ టి యు సి,ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విదేశీ స్వదేశీ కార్పొరేట్ యజమానులకు అనుకూలంగా పనిచేయడానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా తీసుకురావడం జరిగినది. ఈ లేబర్ కోడుల వల్ల కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసిన మోడీని, బిజెపి నాయకులను తరిమికొట్టాల్సిన అవసరము కరీంనగర్ జిల్లా కార్మిక వర్గంపై ఉన్నదని తెలియజేశారు. లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు యూనియన్ రిజిస్ట్రేషన్ హక్కు, సమ్మె చేసే హక్కు, పని గంటల హక్కు, ఉపాధి భద్రత హక్కు సామాజిక రక్షణ తదితర అనేక కార్మిక సంక్షేమ పథకాలకి దూరంగా నెట్టే పరిస్థితి ఏర్పడినది. ఈ లేబర్ కోడ్స్ కేవలం యజమానులకు మాత్రమే అనుకూలంగా రూపొందించారు. కార్మిక వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నాయకులను జిల్లాలోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చాప్టర్ ఆఫ్ డిమాండ్లను ఊరు ఊరనా, వాడ వాడనా, ప్రతి అడ్డా మీద విస్తృత ప్రచారం నిర్వహిస్తూ మే 20 తేదీన జిల్లాలో పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వం పై ప్రతిఘటించాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేబర్ కోడ్లను వ్యతిరేకించే విధంగా కృషి చేయాలి లేనిచో జిల్లా కార్మిక వర్గం బండి సంజయ్ పై తిరుగుబాటు మొదలుపెట్టాలని తెలియజేశారు. ఈ సమ్మె వల్ల కార్మిక వర్గం యొక్క హక్కుల్ని తిరిగి సాధించుకోకపోతే బానిసత్వం రోజులు, కార్మిక వర్గ నాయకులు కార్మికులకు నిర్బంధ కేసులు జైలు జీవితం అనుభవించవలసిన అవసరం ఏర్పడుతుంది కాబట్టి కార్మిక వర్గం పోరాడి బానిసత్వాన్ని అనుకూలంగా మారిన లేబర్ కోర్లను రద్దు చేసే వరకు ఈ పోరాటం కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గీట్ల ముకుంద రెడ్డి, ఎడ్ల రమేష్, ఏ టి సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చన్న యాదవ్, టేకుమల్ల సమ్మయ్య, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రాఘవులు, టిఎన్టియుసి జిల్లా ఇన్చార్జి కళ్యాణపు ఆగయ్య, నాయకులు జనగాం రాజమల్లు, యు శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, విద్యాసాగర్, గుండా శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్ ,సురభి శ్రీకాంత్, సంతు నాయక్, మోహన్ రెడ్డి, కన్నం నరసయ్య, లింగారెడ్డి, రాజు,రాజమల్లయ్య,బుజ్జమ్మ, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్‌లో ఈసీఐఎల్ రిటైర్డ్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



**ఉప్పల్, ఏప్రిల్ 25(న్యూస్ 9):** మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలోని రాజీవ్ పార్క్‌లో ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ 2025 నిర్వహించిన సమావేశానికి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిటైర్డ్ ఉద్యోగుల నూతన సంవత్సరపు డైరీని ఆవిష్కరించారు. సమావేశంలో ఇటీవల మరణించిన కె. ప్రమీల గోవర్ధన్ మరియు జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన హిందువులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, మల్లేష్ గౌడ్, పి. వీరభద్రరావు, రామ శర్మ, చైర్మన్ షేక్ లాల్, వైస్ చైర్మన్ నర్సింగరావు, కోఆర్డినేటర్ చిట్టిబాబు, కన్వీనర్ బేతి పాండు, కోశాధికారి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మనమే పవర్ ఫుల్.. సైనిక, ఆయుధ సంపత్తిలో పాక్ కంటే భారత్ ముందంజ



**హైదరాబాద్, ఏప్రిల్ 25 :** పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు పూర్తిగా దిగజారాయి. ఒప్పందాల నిలిపివేత, పౌరుల గెంటివేత వంటి కఠిన నిర్ణయాలను ఇరు దేశాలూ తీసుకొన్నాయి. ఈ క్రమంలో భారత్-పాక్ మధ్య సైనిక చర్య ఉండొచ్చన్న ఊహాగానాలు గట్టిగా వినిపిస్తున్నాయి. దీంతో ఆయుధ సంపత్తి, సైన్యం పరంగా ఏ దేశం శక్తిమంతంగా ఉందన్నదానిపై చర్చ మొదలైంది. గ్లోబల్ ఫైర్ పవర్ 2025 నివేదిక ప్రకారం.. సైనిక శక్తి జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉండగా.. పాక్ 12వ స్థానానికి పరిమితమైంది. దీంతో ఆయుధ సంపత్తి, సైనిక శక్తి విషయంలో పాక్ కంటే భారత్ ఎంతో ముందంజలో ఉన్నట్టు అర్థమవుతున్నది.

# ప్రతిభ చాటిన శరణ్య

## ఇంటర్‌లో స్టేట్ సెకండ్ ర్యాంక్



**ఉప్పల్, ఏప్రిల్ 24(న్యూస్ 9):** మేడ్చల్ జిల్లాలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బైపీసీ గ్రూపులో గుమ్మడిదల్ల శరణ్య 440కి 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్ కైవసం చేసుకుంది. కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ రమాదేవి కుమార్తె అయిన శరణ్య, వైద్యుల కుటుంబంలో జన్మించి చదువులోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. తల్లిదండ్రులు డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ రమాదేవిల ప్రోత్సాహంతో శరణ్య ఈ ఘన విజయం సాధించింది. ఈ విజయాన్ని కుటుంబ సభ్యులు ఆనందంగా జరుపుకున్నారు. నానమ్మ లలిత, తాతయ్య నరేందర్, అమ్మమ్మ విజయ, తాతయ్య సీతారామచారి, సోదరుడు దత్తాత్రేయ, సోదరి శార్వాణి తదితరులు శరణ్యను అభినందించారు. శాస్త్ర విజ్ఞానానికి అంకితమైన శరణ్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిద్దాం.

# మలేరియా నిర్మూలనకు కృషి

## చేయాలి: డిప్యూటీ కమిషనర్ జగన్



**ఉప్పల్, ఏప్రిల్ 25(న్యూస్ 9):** మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కాప్రా సర్కిల్ ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు, తిరిగి సర్కిల్ కార్యాలయం వరకు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా మలేరియా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్లకార్డుల ద్వారా ప్రదర్శించారు. సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో మలేరియాపై అవగాహన కల్పించే ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. దోమ కాటు ద్వారా మలేరియా ఎలా వ్యాపిస్తుందో, అనాఫిలిస్ దోమ ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని ప్రజలకు వివరించారు. లార్వా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ వివరించారు. నీటి నిల్వ ప్రాంతాల్లో లార్వా అభివృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సుదర్శన్, ఎంటమాలజీ, శానిటేషన్ సూపర్వైజర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య:

## ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ ఖండన




**ఉప్పల్, ఏప్రిల్ 25(న్యూస్ 9):** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఈసీఐఎల్ మైదాన్ వాకర్స్ అసోసియేషన్ పిరికిపంద చర్యగా అభివర్ణించింది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం సాయంత్రం ఈసీఐఎల్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం నుంచి జీహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యాలయం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, భారత్‌ను నేరుగా ఎదుర్కోలేని కొన్ని శత్రుదేశాలు ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెబుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో బోదాన్ లక్ష్మి నారాయణ, వరికుప్పల నర్సింహ్మా, ఎం. బాలరాం, వెంకటచారి, చంద్రరెడ్డి, సి. శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, సహదేవ్, బాలాజీ, నర్సింహ్మాగౌడ్, మనోహర్ రెడ్డి (వాకర్స్ గ్రూప్), 10కె రన్నర్స్ గ్రూప్ ప్రతినిధులు,పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారిపై అనుచిత వ్యాఖ్యలు

## చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.





**వరంగల్:** బిఆర్ఎస్ నాయకుడు రాజేష్ నాయక్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా పాలనాపరమైన విషయాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవహేళనగా మాట్లాడిన రాజేష్ నాయక్ పై వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ అంబటి నర్సయ్యకు పిటిషన్ అందజేశారు. ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఇలాంటి వ్యక్తులు సోషల్ మీడియాలో రూమర్లు సృష్టిస్తూ ప్రభుత్వం పై కాంగ్రెస్ ఎమ్మెల్యే లు మహిళ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యానారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, బంజారా నాయకులు తారా బాయి, శ్రీధర్ నాయక్, కిట్టు నాయక్, భీమానాయక్, శ్రీధర్,ఎస్.సి సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాకసమ్మయ్య,మల్లు నాయక్, పాల్గొన్నారు

## కేంద్రం ఆదేశాలతో

# పాకిస్తానీయులకు

## తెలంగాణ డీజీపీ జితేందర్ హెచ్చరిక

**హైదరాబాద్ ఏప్రిల్ 25,2025:** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయుల వీసాలు రద్దు చేసినట్టు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఈ నెల 27లోపు వారు నగరాన్ని వదిలి వెళ్లాలని ఆదేశించారుప్రస్తుతం హైదరాబాద్‌లో మొత్తం 208 మంది పాకిస్తానీయులు ఉన్నారని తెలిపారు. వారిపై నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. పాకిస్తానీయులు స్వదేశానికి వెళ్లేందుకు అటారి-వాఘా బార్డర్ ఈ నెల 30 వరకు ఓపెన్‌గా ఉంటుందని డీజీపీ చెప్పారు. ఈ నేపథ్యంలో ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ప్రభుత్వ భూమి నిరుపేద కుటుంబాలకు

# ఇందిరమ్మ ఇండ్ల కు పంపిణీ

**లక్ష్మీపురం ప్రభుత్వ భూమి సర్వే నెం.437 లో నిరుపేద 60 కుటుంబాలకు ఇండ్ల పట్టాల పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు..**



**మిర్యాలగూడ 25 ఏప్రిల్,( న్యూస్ : 9 )**నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మ రెడ్డి మరియు శాసన మండలి సభ్యులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వారితో పాటుగా మిర్యాలగూడ సబ్- కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలంపాటి మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు 60 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం,రుద్రారం గ్రామాల లోని సర్వే నెం.437 లో గల ప్రభుత్వ భూమిని చదును చేసి రాళ్ల రప్పలను తొలగించి ఇండ్ల స్థలాలుగా ఏర్పాటు చేసి గ్రామానికి చెందిన అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించామని తెలియజేస్తూ అర్హులకు ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల పట్టాలు ఇచ్చిన ఈ భూమిలో ఇండ్లు నిర్మించుట కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హుల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం చేపట్టుటకు వేసులుబాటు కలిపించడం జరుగుతుందని ఈ ఇండ్ల నిర్మాణం చేపట్టిన ప్రదేశాన్ని ఇందిరమ్మ కాలనీగా నామకరణం చేసి స్థలాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. వీరితోపాటుగా పార్టీ కార్యకర్తలు,అభిమానులు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులతోపాటుగా ఆయా గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సింగన్నగూడెం శివాలయానికి లక్ష రూపాయల విరాళం

## ఆళ్ల వెంకట గోపాలకృష్ణ దంపతులు





**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** సింగన్నగూడెంలోని పురాతన శివాలయం పునః నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన 'ఆళ్ళ' దంపతులు,ఈ సందర్భంగా సింగన్నగూడెం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం,రంగన్నగూడెం శివారు సింగన్నగూడెం గ్రామంలో 300 సంవత్సరాల క్రితం శ్రీగంగాపార్వతీ సమేత శ్రీసోమేశ్వర స్వామివార్ల దేవస్థానం(శివాలయం)ఆనాటి జమిందార్లు నిర్మించటం జరిగింది. ఈ దేవాలయం ప్రస్తుతం వీరవల్లి-వట్టిగుడిపాడు ఆర్ అండ్ బి రోడ్డు పక్కన శిథిలావస్థలో పల్లపుభూమిలో ఉన్న నేపథ్యంలో సింగన్నగూడెం గ్రామస్థులు రాజకీయాలకు అతీతంగా పునఃనిర్మాణ కమిటీని ఏర్పాటు చేసుకుని దానిని అభివృద్ధి చేయటానికి ఒక సంవత్సరం క్రితం ప్రారంభించి విశేషంగా కృషి చేస్తున్నారు. ఈరోజు ఉదయం రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు,మాజీ సర్పంచ్ మణికృష్ణ దంపతులు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకుని అనంతరం లక్ష రూపాయల విరాళాన్ని పునఃనిర్మాణ కమిటీ అధ్యక్షులు కొట్టే రాజకోటేశ్వరరావు,గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు,రంగన్నగూడెం నీటి సంఘం ఉపాధ్యక్షులు బత్తులు సాంబశివరావుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుతో మాట్లాడుతూ 300 సం.ల క్రితం నిర్మించిన ఈ శివాలయానికి అప్పటి జమిందార్లు 60 సెంట్ల స్థలాన్ని అర్చకులకు 13 యకరాల వ్యవసాయ భూమిని దానంగా ఇచ్చారని,ప్రస్తుతం ఈ దేవాలయాన్ని శ్రీశైలం దేవస్థానం స్థపతి ద్వారా పునః నిర్మాణానికి శాస్త్రోక్తంగా ప్లాను ఆమోదించి రు.54 లక్షల ఎస్టిమేట్ తో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 40 శాతం మాత్రమే నిర్మాణం పనులు పూర్తయ్యాయని ఈ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు,దాతలు చాలా వరకు సహకారం అందిస్తున్నారని,ఇంకా ఈ నిర్మాణం పూర్తవటానికి దాతలు, పారిశ్రామిక వేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బత్తుల రామమోహనరావు,పర్వతనేని రాజబాబు,పల్లగాని వీరాంజనేయులు ,కసుకుర్తి అర్జునరావు,గాలి రాకడరాజు, మరీదు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ వాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన వరంగల్

# కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు




**వరంగల్** బిఆర్ఎస్ పార్టీ కామెంట్స్ కి కౌంటర్ ఇచ్చిన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు. ఈరోజు హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, భట్టి శ్రీనివాస్ మరియు పులి అనిల్ గార్లతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు మాట్లాడుతూ .. బిఆర్ఎస్ కెసిఆర్ మరియు నాయకులు వరంగల్ ప్రజలను మోసం చేయటానికి మళ్ళీ వస్తున్నారని ఈ ప్రెస్ మీట్ పెట్టామని, ప్రజలను మోసం చేసి ఇప్పుడు మళ్ళీ కపట నాటకాలు ఆడటానికి సభలు నిర్వహిస్తాం అంటున్నారు.. మీరు చేసిన పాపాలు, అక్రమాలు వరంగల్ ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. మీరు పదేళ్ళలో చేయనివి మేము ఒక్క సంవత్సరంలోనే అభివృద్ధి చేసి చూపించామని ఈ సందర్భంగా అన్నారు. వరంగల్ టెక్స్టైల్ పార్కు ఓపెనింగ్ అని చెప్పి, రైతుల పొట్టలు కొట్టి ఎకరానికి పది లక్షలు ఇచ్చి వారిని చాలా విధాలుగా ఇబ్బంది పెట్టారని.. కానీ ఏ కంపెనీకైతే మీరు అలాట్ చేశారో, వారి వద్ద మీరు 25 కోట్లు తీసుకొని, అధికారికంగా రిటర్న్ లో ఫైల్ చేశారు.. కిటెక్స్ కంపనీకి కోటి రూపాయల విలువున్న భూమిని ముప్పై లక్షలకు ఇచ్చి మీరు 25 కోట్లు ఫండ్ తీసుకుని.. ఈ డబ్బులతోనే ఇప్పుడు మీరు ఇక్కడ మీటింగ్ పెడుతున్నారని విమర్శించారు. ఇలా మీరు ఎంత మంది పొట్టలు కొట్టారో వరంగల్ జిల్లాలోని ప్రతి ఒక్క ఇండస్ట్రీకి తెలుసని అన్నారు. టెక్స్టైల్ పార్కులో 25 కోట్లు 187 ఎకరాలు కిటెక్స్ పరిశ్రమకు ఇచ్చిన%శీ%దుకు.. మీకు వాళ్ళు అధికారికంగా 25 కోట్ల డొనేషన్ ఎస్బీఐ బాండ్ల ద్వారా ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. ఒక్క జిల్లాలోనే ఇలా తీసుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని కోట్లు వసూలు చేసి ఉంటారో ఆలోచించండి అని అన్నారు. లోకల్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ చేతకాక ఏమి చేయలేక పోయాడని.. కానీ మేము అధికారంలోకి రాగానే కాళోజీ కళాక్షేత్రం, నయీం నగర్ మోరీ, కాజీపేట సెంట్రల్ లైటింగ్వరంగల్‌మాస్టర్‌ప్లాన్ పూర్తి చేసి చూపించామని అన్నారు.

## పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించిన ఆఫ్గనిస్తాన్ లైబరేషన్

## ఆర్మీ..!! ఇప్పుడు పాకిస్తాన్ కి మూడు రాడ్లు దిగబోతున్నాయి




1. ఇండియా అయితే 2. ఆఫ్గనిస్తాన్ ఎందుకంటే.. ఈ మధ్య సరిహద్దుల గొడవ ఒకటి అయితే వారి పౌరలను తరిమికొట్టింది 3. బాలూచిస్థాన్ ఉద్యమం ఊపు మీద ఉంది.. వాళ్ళు ప్రత్యేక దేశం కోసం పోరాడుతున్నారు.. ఈ మధ్యనే వాళ్ళు పాకిస్తాన్ మిలిటరీ ట్రైన్ నీ పిల్చేశారు.. ఇప్పుడు వీరికి ఇదొక మంచి అవకాశం.. పాకిస్తాన్ ప్రభుత్వం పై వీరు దాడి చేసి ప్రభుత్వం ను కూల్చేసి వారి హక్కులు పొందే అవకాశం ఉంది కానీ విచిత్రం ఏమిటంటే ఆఫ్గనిస్తాన్, బెలూచిస్థాన్.. భారత్ కే సపోర్ట్.. ఇప్పుడు పాకిస్తాన్.. లో ఉన్న పెద్ద పెద్ద తలకాయలు ఒక్కొక్కటి పైకి పోవడమే.. %ఝౌఖ% అండ్ సిభారత్ కి ఇజ్రాయెల్ డ్రోన్ టెక్నాలజీ ఉంది.. సపోర్ట్ ఉంది.భయం ఏమి లేదు..!! పాకిస్తాన్ మరో గాజా అవడం ఖాయంమోడి గారికి అమిత్ షా ఎలాగో ఇప్పుడు మోడీ గారికి ఇశ్రాయేల్ నేతన్యా అలా ఉన్నారు 100% సపోర్ట్

## బాలానగర్ ఎస్సై లక్ష్మీనారాయణపై సస్పెన్షన్ వేటు



**హైదరాబాద్** బాలానగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై లక్ష్మీనారాయణపై సస్పెన్షన్ వేటు పడింది. అవినీతి ఆరోపణలు రావడంతో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ (సీపీ) ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై లక్ష్మీనారాయణపై గత కొంతకాలంగా పలు అవినీతి ఆరోపణలున్నాయి.తాజాగా, ఓ మహిళకు సంబంధించిన కేసు విషయంలో ఆయన ముగ్గురు వ్యక్తులను అకారణంగా కొట్టి నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై బాధితులు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు చేశా రు. బాదితుల ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన సీపీ, ప్రాథమిక విచారణ అనంతరం ఎస్సై లక్ష్మీనారాయణను తక్షణమే సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని సీపీ కార్యాలయం తెలిపింది. పోలీస్ శాఖలో అవినీతిని సహించేది లేదని, చట్టాన్ని అతిక్రమించే ఏ అధికారిపై అయినా కఠినచర్యలు తప్పవని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# చర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉప్పల్, ఏప్రిల్ 25(న్యూస్ 9):** విద్యుత్ మరమ్మత్తుల కారణంగా శనివారం 26వ తేదీన 33/11 కేవి చర్లపల్లి 2 సబ్ స్టేషన్ నుండి 11 కేవీ సాయి నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మధ్యాహ్నం 3:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు కృష్ణారెడ్డి కాలనీ, సాయి నగర్, ఇందిరా నగర్, నాగార్జున నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 1, 2, 3, 4, 5, 6 మరియు చక్రిపురం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఏఈ, చర్లపల్లి 2టి. బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## పోరాడి ఓడిన హైదరాబాద్ బీజేపీ..



**హైదరాబాద్:**హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో బీజేపీ పోరాడి ఓడింది. అదే సమయంలో చాలా వ్యూహా త్మకంగా అడుగులు వేసి.. ముందు నుంచి చాలా భరోసాతో ఉన్న ఎంఐఎం.. సునాయాసంగా విజయం దక్కించుకుంది. అయితే.. బీజేపీకి అనుకూలంగా మొత్తం 28 ఓట్లు పడాల్సి ఉండగా.. కేవలం 25 మాత్రమే పడ్డాయి. అయితే.. వీరిలోనూ.. ముగ్గురు సొంత పార్టీ నాయకుడికి ఓటేయలేదని తెలుస్తోంది.గత బుధవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా.. 112 మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 31 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు.. ఇతర ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. వీరిలోనూ ఒక్క బీజేపీకి చెందిన వారే ఆరుగురు ఉన్నారు. మిగిలిన 22 మంది బీజేపీ కార్పొరేటర్లతో కలుపుకుంటే.. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన గౌతం రావుకు 28 ఓట్లు గ్యారెంటీగా వచ్చి తీరాలి.కానీ.. శుక్రవారం ఉదయం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో గౌతం రావుకు కేవలం 25 ఓట్లు మాత్రమే పడ్డాయి. అంటే.. మరో మూడు ఓట్లు పడలేదు. వీరిలో రాజాసింగ్ ఓటేయలేదని భావిస్తున్నారు. ఇక, మరో ఇద్దరు ఎవరు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇక, ఫలితాల ప్రకారం చూసుకుంటే.. ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ కు మొత్తం 112 ఓట్లలో 63 ఓట్లు ఆయన సొంతమయ్యాయి.అయితే.. బీఆర్ ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఏడుగురు కూడా పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. మిగిలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా.. కొందరు పోలింగ్‌కు హాజరు కాలేదు. ఈ పరిణామాలతో ఓటింగ్ శాతం తగ్గినా.. బీజేపీకి పడాల్సిన ఓట్లు కూడా.. పడకపోగా.. 3 ఓట్లు తగ్గడం.. కమలం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

## పాకిస్థాన్‌కు చెప్పలేక.. భారత్ కు నీతులా



**న్యూఢిల్లీ,ఏప్రిల్25:**ఐక్యరాజ్యసమితి(యూఎన్) వ్యవ హారంపై ప్రపంచ దేశాలు.. ముఖ్యంగా ఉగ్రవాద వ్యతిరేక దేశాలు మండి పడుతు న్నాయి. అప్పుడు ఉక్రెయిన్ రష్యా విషయం లోనూ ఇలానే చేశారు అంటూ.. యూఎన్‌పై నిప్పులు చెరిగారు. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహిల్గామ్ ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్‌ను హెచ్చరించాల్సిందిపోయి.. భారత్‌కు నీతులు చెప్పడం ఏంటని నిలదీస్తున్నారు. ఈ వ్యవహారంపై ఐక్యరాజ్యసమి తి ఏమైనా చేయాలని అనుకుంటే.. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక చేయాలని సూచించారు.తాజాగా జరిగిన ఉగ్రదాడిపై యూఎన్ ప్రధాన కార్యదర్శి గుటెరస్ స్పందించారు. భారత్.. పాకిస్థాన్‌పై యుద్ధానికి సన్నద్ధమవుతున్న వస్తున్నవార్తలు విచారకరమని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో భారత్ సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. పాకిస్థాన్‌పై యుద్ధం చేయడం వల్ల ఏమీ ఒరగదని.. ఇరు దేశాలూ కలిసి కూర్చుని శాంతి చర్చలు చేయాలని ఆయన సూచించారు. దీనికి ఐక్యరాజ్యసమితి కూడా.. సహకరిస్తుందన్నారు.అయితే.. ఈ వ్యాఖ్యలపైనే భారత్‌కు మిత్రదేశాలుగా ఉన్న అమెరికా సహా.. పలు దేశాలు.. స్పందించాయి. ఐక్యరాజ్యసమితి ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తోందని(బ్లైండ్ రోల్) వ్యాఖ్యానించాయి. ఏదైనా చేయాలని అనుకుంటే.. నిజాయితీగా చేయాలని.. పాకిస్థాన్‌ను వెనుకేసుకు వస్తున్నట్టుగా వ్యాఖ్యానించడం సరికాదని.. స్విట్జర్లాండ్ పేర్కొంది. దాదాపు అమెరికా కూడా.. ఇదే వ్యాఖ్య చేసింది.

## భారత్-పాక్ యుద్ధ భయం 7.5 లక్షల కోట్లు ఆవిరి



**న్యూఢిల్లీ,ఏప్రిల్25:** భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. శుక్రవారం ఉదయం ట్రేడింగ్ ప్రారంభం నుంచి కూడా.. మార్కెట్ పతనం దిశగా దూసుకుపోయింది. దీనికి ప్రధాన కారణం.. భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం వచ్చే అవకాశం ఉందన్న భయమేనని తెలుస్తోంది. మార్కెట్ వర్గాలు కూడా.. ఇదే విషయాన్ని చెబుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థి తి.. యుద్ధానికి దారితీసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పహిల్గామ్ లో ఉగ్రవాదుల దాడి అనంతరం.. పాకిస్థాన్ విషయంలో భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ఈ క్రమంలోనే కీలకమైన సింధు నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది పాకిస్థాన్‌కు ప్రాణాధారమైన ప్రాజెక్టు కావడంతో ఆదేశం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అదేవిధంగా వీసాల రద్దు.. పాకిస్థాన్ పౌరులను తక్షణమే భారత్ నుంచి పంపేయ డం వంటివి కూడా.. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల ను మరింత పెంచా యి. ఈ నేపథ్యానికి తోడు.. బోర్డర్‌లో పాకిస్థాన్ దళాలు.. భారత సైనికుల పై కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్లు కుదేలయ్యాయని విశ్లేషకులు చెబుతు న్నారు.శుక్రవారంఉదయం ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 950 పాయింట్లు, నిఫ్టీ 24 వేల పాయింట్ల మేరకు నష్టపోయాయి. ఉదయం 11 గంటల వరకు ఈ తిరోగమనం కొనసాగు తూనే ఉంది. దీంతో ఇన్వెస్టర్ల సంపద 7.5 లక్షల కోట్ల రూపాయలు ఆవి రైనట్టు మార్కెట్ వర్గాలు తెలిపాయి. అదే విధంగా కీలక బ్యాంకు లు ఎస్ బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు కూడా.. నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఫలితం పెట్టుబడులు పెట్టేవారు.. లేక.. వచ్చిందే చాలన్న ట్టుగా.. లాభాలు తీసేసుకోవడంతోనే ఈపరిస్థితి వచ్చినట్టు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తు న్నారు. మరో నాలుగు రోజుల వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంటుందని తెలిపారు.

## హైదరాబాద్‌లో నక్కిన 200 మందికిపైగా పాకిస్థాన్ పౌరులు..



**హైదరాబాద్ :**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ పై భారత ప్రభుత్వం వేట మొదలైంది. ఇప్పటికే పాకిస్థాన్ పౌరులకు సార్క్ వీసాలను రద్దుచేసింది కేంద్ర ప్రభుత్వం. పాకిస్థాన్ పౌరులంతా తక్షణమే దేశం వీడిచి వెళ్లాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు అమిత్ షా కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు తాత్కాలిక వీసాలతో భారత్‌లోకి వచ్చిన వారి వివరాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం పంపింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరానికి 208 మంది పాక్ పౌరులు తాత్కాలిక వీసాపై వచ్చినట్టు తేలింది. వారి వివరాలపై ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ ఆరా తీస్తోంది. వీలైనంత త్వరగా వారిని గుర్తించి పాకిస్థాన్ కు పంపించాలని ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది.మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు చేసింది. సెలవులపై వెళ్లిన జవాన్లు వెంటనే రిపోర్ట్ చేయాలని ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ మేరకు జమ్మూకాశ్మీర్ పరిస్థితులపై అన్ని సైనిక విభాగాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు అధికారులు.

## దంచికొడుతున్న ఎండలు తెలంగాణలో



**హైదరాబాద్ :**ఎండలు దంచికొడుతున్నాయి. వడగాల్పులు, ఉక్కపోతకు రాష్ట్రంలోని ప్రజలు అల్లాడు తున్నారు. ఎండల బీభత్సానికి ప్రజలు బయ టకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దక్షిణ తెలం గాణతో పోల్చుకుంటే ఉత్తర తెలంగాణలో ఎం డలు తీవ్రంగా ఉన్నాయి. ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే ప్రమాదం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. దీంతో ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు.మరోవైపు రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలోని 7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు. ఈ మేరకు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరం భీమ్, నిజామాబాద్,

## 'కల్మా అంటే ఏమిటో తెలియదన్నాం అంతే నాన్నను కాల్చేశాడు'




**కేరళ :**పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులైన టూరిస్టులు 26మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో తన తండ్రిని కోల్పోయిన కేరళకు చెందిన ఆర్తీ మీనన్ ఆ భయానక క్షణాలను గుర్తు చేసుకుంటూ, "మేము చుట్టూ ఉన్నవాళ్లంతా పరుగులు తీస్తుండడం చూశాం. అక్కడంతా గందరగోళంగా ఉంది" అని చెప్పింది. "ఒక వ్యక్తి మా దగ్గరకు వచ్చి 'కల్మా' అన్నాడు. దాని అర్థం మాకు తెలియదని చెప్పగానే ఆ వ్యక్తి మా నాన్నను కాల్చేశాడు" అని ఆమె తెలిపింది.పహల్గామ్ ఉగ్రదాడి ఎంత భయంకరంగా జరిగిందో కళ్లారా చూసిన ఒక కేరళ మహిళ ఆ దుర్ఘటనను వివరించింది. తుపాకీ పేలిన శబ్దం వినిపించగానే అందరూ పరుగులు తీశారని.. అక్కడ అప్పటి ఎంతో ప్రశాంతంగా ఉన్న వాతావరణం గందరగోళంగా మారిందని ఆమె చెప్పింది. ఇంతలో ఒక ఉగ్రవాది వారి దగ్గరకు వచ్చి 'కల్మా' (ముస్లింల పవిత్ర వచనం) చెప్పమని అడిగాడు. దాని అర్థం వారికి తెలియకపోవడంతో, ఆ ఉగ్రవాది వారి కళ్లముందే ఆమె తండ్రిని కాల్చి చంపేశాడు.ఆ యువతి ఇంకా మాట్లాడుతూ.. "ఒక తుపాకీ శబ్దం వినిపించగానే అది ఏమిటని మా నాన్నను అడిగాను. ఆయనకు కూడా నాకు తెలియదు అన్నారు. తర్వాత మరిన్ని కాల్పుల శబ్దాలు వినిపించడంతో మేం పరిగెత్తడం మొదలుపెట్టాం. చుట్టూ ఉన్నవాళ్లంతా పరుగులు తీస్తుండడం చూశాం. అక్కడంతా గందరగోళంగా ఉంది. అప్పుడు సడన్‌గా ఒక తుపాకీ పట్టుకున్న వ్యక్తి మా వైపు రావడం నేను చూశాను. మా పక్కన రెండు మూడు గుంపుల వాళ్లు ఉన్నారు. ఆ వ్యక్తి వాళ్లను ఏదో అడుగుతున్నాడు. తర్వాత వాళ్లపై కాల్పులు జరుపుతున్నాడు. అది చూసి నేను భయపడిపోయాను. మా నాన్నతో ఆ వ్యక్తి మన వైపు వస్తున్నాడని అన్నాను. మా నాన్న మాత్రం ప్రశాంతంగా 'చూద్దాం ఏం జరుగుతుందో' అన్నారు. ఆ వ్యక్తి మా దగ్గరకు వచ్చి 'కల్మా' అన్నాడు. దాని అర్థం మాకు తెలియదని చెప్పగానే ఆ వ్యక్తి మా నాన్నను కాల్చేశాడు... కాశ్మీర్ ప్రజలు చాలా మంచివాళ్లు. సెంట్రల్ గవర్నమెంట్, జమ్మూ కాశ్మీర్ గవర్నమెంట్ కూడా మాకు చాలా సహాయం చేశారు" అని కన్నీటి పర్యంతం అయింది.ఈ దాడిలో కేవలం ఆమె తండ్రి మాత్రమే కాదు, పెళ్లయిన కొద్ది రోజులకే తన భార్యతో కలిసి కాశ్మీర్‌కు వెళ్లిన 26 ఏళ్ల నేవీ అధికారి కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో కేరళ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, స్థానిక ప్రజలు కూడా ఉన్నారు. అమాయక టూరి స్టులపై జరిగిన ఈ దారుణమైన కలిగించింది.

## జగన్ పై ఎంపీ కేశినేని చిన్ని సంచలన ఆరోపణలు



**అమరావతి:**గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు గత ముఖ్యమంత్రి జగన్ కుట్ర చేస్తున్నారని విజయవాడ తెదేపా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సంచలన ఆరోపణలు చేశారు.తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇచ్చారు. కేశినేని చిన్ని సోదరుడు, మాజీ ఎంపీ కేశినేని నాని మాత్రం అనూహ్యంగా ప్రస్తుత తెదేపా ప్రభుత్వం తీసుకున్న ఓ భూ కేటాయింపుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, దాని వెనుక తన సోదరుడు, ఎంపీ చిన్ని హస్తం ఉందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో తీవ్ర కలకలం రేపుతోంది.- జగన్‌పై ఎంపీ కేశినేని చిన్ని ఆరోపణలు:వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్ విదేశీ కంపెనీలు, ప్రవాసాంధ్రులపై అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఎంపీ కేశినేని చిన్ని మండిపడ్డారు. పెట్టుబడులు పెట్టే ప్రవాసాంధ్రులకు తెదేపా అండగా ఉంటుందని, వారు నిర్భయంగా పెట్టుబడులు పెట్టవచ్చని భరోసా ఇచ్చారు. వారిపై నిరాధార ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాజధాని అమరావతికి నిధులు రాకుండా జగన్ బ్యాచ్ ప్రయత్నిస్తోందని, రాష్ట్రానికి, నిరుద్యోగ యువతకు నష్టం చేసే పనులను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.- ఇటీవల కేశినేని నాని సంచలన ఆరోపణలువిజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని గత ఎన్నికలకు ముందు తెదేపాకు దూరమై వైసీపీలో చేరి, విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి తన సోదరుడు చిన్ని చేతిలో ఓటమి పాలయ్యారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ, ఇటీవల సీఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, తెదేపా రీఎంట్రీపై ఊహాగానాలకు తావిచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు సొంత తమ్ముడిపైనే, అది కూడా అధికార తెదేపా హయాంలో జరిగిన ఒక కేటాయింపుపై ఆరోపణలు చేయడం సంచలనం రేపింది.- వైజాగ్ భూ కేటాయింపుపై నాని అభ్యంతరం.. చిన్ని హస్తం ఉందని ఆరోపణ:రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తున్న ప్రక్రియపై స్పందించిన కేశినేని నాని, టాటా కన్సల్టెన్సీ సర్వీస్ భూమి కేటాయించడాన్ని స్వాగతించారు. ఇది వేలాది ఉద్యోగాల కల్పనకు దోహదపడుతుందని, రాష్ట్ర అభివృద్ధికి అవసరమని ప్రశంసించారు. చంద్రబాబు దార్శనికతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. అయితే, విశాఖపట్నంలో ఉర్సా క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు 60 ఎకరాల భూమిని కేటాయించడంపై మాత్రం మాజీ ఎంపీ నాని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విశాఖ ఐటీ పార్కులో 3.5 ఎకరాలు, కాపులుప్పాడలో 56.36 ఎకరాలు కేటాయించారని పేర్కొంటూ, ఈ వ్యవహారం వెనుక అక్రమాలు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఉర్సా క్లస్టర్ సంస్థ ఏర్పాటు అయిన కొన్ని వారాలకే భారీగా భూమి కేటాయించడం, ఆ సంస్థకు ఎలాంటి అనుభవం లేకపోవడం, భారీ ప్రాజెక్టులు అమలు చేయడానికి తగిన నేపథ్యం లేకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఐటీ సంస్థ భూ కేటాయింపుల వెనుక తన సోదరుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి ప్రయోజనం ఉందని నాని సంచలన ఆరోపణ చేశారు. ఉర్సా క్లస్టర్ సంస్థ డైరెక్టర్లలో ఒకరైన అబ్బూరి సతీష్ ఎంపీ చిన్నికి అత్యంత సన్నిహితుడని, కాలేజీలో కలిసి చదువుకున్నారని నాని తెలిపారు.గతంలో 21 సెంచరీ ఇన్వెస్ట్ మెంట్ మరియు ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలో వీరిద్దరూ భాగస్వాములుగా ఉండేవారని, ఆ సంస్థ ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసగించిందని ఆరోపణ లున్నాయని గుర్తు చేశారు.ఉర్సా క్లస్టర్‌కు భూముల కేటాయింపు వెనుక కేశినేని చిన్ని హస్తం ఉందని, ఎంపీగా, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన పలుకుబడిని ఉపయోగించి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని నాని ఆరోపించారు. విజయవాడలోనూ ఎన్నో అక్రమాలతో చిన్నికి సంబంధా లున్నాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు నేరుగా లేఖ రాసినట్లు, తన ఫేస్బుక్ అధికారిక అకౌంట్లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేసినట్లు తెలిపారు.మొత్తంగా, ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు, అందులో ఒకరు ప్రస్తుత తెదేపా ఎంపీగా గత ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుండగా, మరొకరు మాజీ ఎంపీగా ఉంటూ ప్రస్తుత ప్రభుత్వ కేటాయింపులపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, సొంత తమ్ముడి హస్తం ఉందని ఆరోపిస్తూ ఏకంగా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేయడం తెలుగుదేశం పార్టీలో, రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడీ వ్యవహారంలోకి జగన్ ను లాగి టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని మరో సంచలనానికి తెరతీశారు.

## బైసరన్ లోయ తెరిచారని మాకు తెలీదు అఖిలపక్ష భేటీలో కేంద్రం



**న్యూఢిల్లీ,ఏప్రిల్25:**పహల్గామ్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి తర్వాత ప్రతిపక్షాలు కొన్ని అనుమానాలను వ్యక్తం చేస్తున్నాయి. భద్రతా బలగాల వైఫల్యం కూడా ఈ దారుణానికి కారణం కావచ్చని అంటున్నాయి. ఇదే విషయాన్ని అఖిలపక్ష సమావేశంలో కూడా లేవనెత్తాయి. దీనికి కేంద్రం స్పందిస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పినట్లు సమాచారం. ఆ దాడి జరిగిన బైసరన్ లోయకు టూరిస్టులను అనుమతిస్తున్న విషయం అక్కడి అధికారులు భద్రతా సిబ్బందికి చెప్పలేదని ప్రభుత్వం వెల్లడించినట్లు తెలుస్తోంది. కొన్ని ఇంగ్లీష్ మీడియా కథనాలు ఈ విషయాన్ని పేర్కొన్నాయి.పహల్గామ్ ఉగ్రదాడి గురించి ఢిల్లీలో గురువారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ ఘటన వెనుక భద్రతా లోపం ఉందని.. దాడి జరిగిన వెంటనే ప్రభుత్వం సరిగా స్పందించలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. దాడి జరిగినప్పుడు భద్రతా బలగాలు, సీఆర్పీఎఫ్ ఎక్కడ ఉన్నాయని చాలా మంది నేతలు ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వం తరఫున ఒక కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ.. సాధారణంగా జూన్ నుంచి మొదలయ్యే అమర్‌నాథ్ యాత్ర వరకు ఆ లోయ దగ్గరకు టూరిస్టులు వెళ్లకుండా ఆంక్షలు ఉంటాయి. కానీ ఈసారి భద్రతా ఏజెన్సీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే స్థానిక అధికారులు బైసరన్‌కు టూరిస్టులను అనుమతించారు. అంతేకాకుండా ఎత్తులో ఉండే ఆ ప్రాంతానికి చేరుకోవాలంటే 45 నిమిషాలు నడుచుకుంటూ వెళ్లాలి. అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో దానిపై ఎలాంటి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ కూడా లేదు అని వివరించినట్లు తెలుస్తోంది.ప్రభుత్వం చెప్పిన దానికి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. వేల మంది టూరిస్టులు అక్కడికి వెళ్తుంటే ప్రభుత్వానికి తెలియక పోవడ మేంటని ఆయన ప్రశ్నించారట. పహల్గామ్‌కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ బైసరన్ లోయను 'మినీ స్విట్జర్లాండ్' అని పిలుస్తారు. వేసవిలో చాలా మంది టూరిస్టులు ఇక్కడికి వస్తు ంటారు. ఇక్కడి అందమైన పచ్చిక బయళ్లు, దట్టమైన చెట్లు

## పహల్గామ్ దాడి సూత్రధారిని హతమార్చిన ఇండియన్ ఆర్మీ



**బందిపోరా జిల్లా:**ఇటీవల పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి నేపథ్యంలో భారత భద్రతా బలగాలకు భారీ విజయం లభించింది. జమ్మూ కాశ్మీర్లోని బందిపోరా జిల్లాలో శుక్రవారం జరిగిన ఎదురుకాల్పుల్లో లష్కరే తోయిబా టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పహల్గామ్ దాడి వెనుక కీలక సూత్రధారిగా భావిస్తున్న లల్లీ హతంతో ఉగ్రవాదులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.బందిపోరాలోని అల్తాఫ్ లల్లీ స్థావరం గురించి నిర్దిష్ట సమాచారం అందిన వెంటనే, భారత సైన్యం, జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో అల్తాఫ్ లల్లీ హతమయ్యాడు. ఈ ఆపరేషన్లో ఒక ఉగ్రవాది గాయపడినట్లు, అలాగే ఇద్దరు పోలీసు సిబ్బంది కూడా గాయపడ్డారని అధికారులు తెలిపారు. గాయపడిన పోలీసులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఏప్రిల్ 22న పహల్గామ్లో జరిగిన హేయమైన ఉగ్రదాడిలో 25 మంది పర్యాటకులు , ఒక స్థానికుడు సహా మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారు. ది రెసిస్టెన్స్ ఫ్రంట్ లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ ఈ దాడికి బాధ్యత వహించింది. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ కాశ్మీర్లో కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నాడు, ఇందులో విదేశీ ఉగ్రవాదులతో పాటు కొంతమంది స్థానిక మద్దతుదారులు కూడా ఉన్నారు. లాజిస్టికల్ సహాయం, సమాచారం , ఆశ్రయం కల్పించడంలో కొంతమంది స్థానికులు ఈ ఉగ్రవాదులకు సహకరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.పహల్గామ్ దాడి తరువాత, భారత సైన్యం కాశ్మీర్ లోయలో ఉగ్రవాదుల స్థావరాలపై అన్వేషణ , నిర్మూలన ఆపరేషన్లను తీవ్రతరం చేసింది. ఈ విస్తృత ఆపరేషన్లలో భాగంగానే ఈరోజు అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టడం భద్రతా బలగాలకు లభించిన ముఖ్యమైన విజయం. ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి అమాయక పౌరుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి భద్రతా బలగాలు నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాయి.

## "పందులకు, పాకిస్తానీయులకు నో ఎంట్రీ"ఇండోర్‌లో భగ్గుమన్న ఆగ్రహం




**ఇండోర్:** పహల్గామ్‌లో అంతమంది అమాయకులు చనిపోవడానికి కారణమైన ఉగ్రదాడి తర్వాత దేశం మొత్తం కోపంతో ఊగిపోతుంది. ఆ టైమ్‌లో ఇండో ర్‌లోని ఒక ఫుడ్ స్టాల్ ముందు పెట్టిన బోర్డు అందరి దృష్టిని ఆకర్షించింది. దాని మీద "పందులు, పాకిస్తాన్ సిటిజన్లు ఛప్పన్ దుకాన్‌లోకి రావొద్దు" అని పెద్దగా రాసి ఉంది.ఇండోర్ లోని బాగా పేరున్న ఫుడ్ స్ట్రీట్ ఛప్పన్ దుకాన్‌లో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఫోటోను పంది మొహంలా మార్చి పెట్టారు. ఆ పోస్టర్‌తో చాలామంది అక్కడికి వచ్చి సెల్ఫీలు దిగుతున్నారు. అదో పెద్ద నిరసనలా మారింది.ఆ పోస్టర్ ఎందుకు పెట్టారో ఛప్పన్ దుకాన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుంజన్ శర్మ చెబుతూ.. "వాళ్లు (పాకిస్తాన్) మనవాళ్ల విశ్వాసాన్ని టార్గెట్ చేశారు. అందుకే మేం ఇలా నిలబడి న్యాయం అడుగుతున్నాం. మోదీ గారు దీనికి గట్టిగా సమాధానం చెబుతారని ఎదురు చూస్తున్నాం." అన్నారు.ఆ ఫుడ్ స్ట్రీట్‌లోని వ్యాపారులు, పనిచేసేవాళ్లు కూడా నల్ల బ్యాడ్జీలు కట్టుకుని దాడిలో చనిపోయినవాళ్లకు తమ సంతాపాన్ని తెలిపారు. లోకల్ లాయర్ లోకేష్ మంగల్ ప్రధాని మోదీకి ఒక లెటర్ రాశారు. పహల్గామ్ దాడితో సంబంధం ఉన్న ఏ ఉగ్రవాదినైనా చంపితే, అది సైనికుడైనా సరే, సామాన్యుడైనా సరే, కోటి రూపాయలు రివార్డు ఇస్తామంటూ ప్రకటించారు.వంద మంది ఉగ్రవాదులను చంపితే వంద కోట్లు ఇస్తానని మంగల్ తేల్చి చెప్పారు. "మేం రక్షణ కోసం టాక్స్ కడుతున్నాం కదా. ఆ డబ్బులో కొంచెం మా భద్రత కోసం ఎందుకు వాడకూడదు?" అని ఆయన అడిగారు. తన సవాలు కింద దేశం కోసం పనిచేసే ఎవరికైనా ఫ్రీగా లీగల్ హెల్ప్ కూడా ఇస్తానంటూ ఆయన ప్రామిస్ చేశారు. ఏప్రిల్ 22, 2025న పిరికిపందల్లా చేసిన ఆ ఉగ్రదాడిలో 26 మంది చనిపోయారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సంక్షోభంలో కాళేశ్వరం ప్రాజెక్ట్..



**కాళేశ్వరం:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ముఖ్య మం త్రిగా కేసీఆర్ ఈ ప్రాజెక్టును తన కలల ప్రాజె క్టుగా అభివర్ణించారు, ఇది తనను ఎల్లకాలం అధి కారంలో ఉంచుతుందని విశ్వసించారు. వరుసగా మూడోసారి విజయం సాధించి తెలం గాణ రైతాంగం మద్దతు తనకే ఉంటుందని ఆశించారు. అయితే, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలక నిర్మాణాల్లో పగుళ్లు రావడం బయటపడటంతో కేసీఆర్ ఆశలు ఆడియాసలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ ఓటమికి ఇది కూడా ఒక ప్రధాన కార ణంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

తాజాగా, కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ ప్రొటెక్షన్ అథారిటీ సమర్పించిన నివేదిక ప్రాజెక్టు భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ నివేదిక ప్రకారం కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ (లక్ష్మీ), అన్నారం (సరస్వతి), సుందిళ్ల (పార్వతి) బ్యారేజీలు ప్రస్తుతం ఉపయోగించడానికి పనికిరావు. వాటిని ఉపయోగించినట్లయితే ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదం ఉందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. వీటిని యథావిధిగా వినియోగించకూడదని, రీడిజైన్ చేసి తిరిగి నిర్మించడమే సరైన మార్గమని తేల్చిచెప్పింది. ఈ ప్రాజెక్టుల నిర్మాణం , డిజైన్‌లో అనేక లోపాలు ఉన్నాయని నివేదిక హైలైట్ చేసింది.ముఖ్యంగా మేడిగడ్డలోని బ్లాక్ 7 కు కోలుకోలేని నష్టం జరిగిందని, దీనిని తిరిగి ఉపయోగించకూడదని, సురక్షితంగా తొలగించడం లేదా స్థిరీకరించడం చేయాలని సిఫార్సు చేసింది. మూడు బ్యారేజీలలోనూ సీకెంట్ ఫైల్స్ కూలిపోవడంతో పాటు, బ్యారేజీల పై భాగంలో , కింది భాగంలో రంధ్రాలు ఉన్నట్లు గుర్తించారు. దాదాపు 14 నెలల పాటు లోతైన అధ్యయనం.. పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఎన్డీఎస్ఏ ఈ సమగ్ర నివేదికను సమర్పించింది.బ్యారేజీల నిర్మాణం చేపట్టే ముందు చేయాల్సిన భూసార పరీక్షలు సరిగా చేయలేదని నివేదికలో పేర్కొన్నారు. అలాగే, అన్నారం, సూచిస్తోంది.

# పహల్గాం నరమేధం టాప్ 5 అప్డేట్స్



**న్యూఢిల్లీ,ఏప్రిల్25:** దేశ వ్యాప్తంగా అందరిని కదిలించిన పహల్గాం ఉగ్రకిరాతక ఘటనకు సంబంధించి.. పరిణా మాలు చాలా వేగంగా సాగుతున్నాయి. ఒకటి తర్వాత ఒకటి చొప్పున చోటు చేసుకున్న పరిణా మాల నేపథ్యంలో ఈ రోజు టాప్ 5 అప్డేట్స్ లోకి వెళితే.. గురువారం బిహార్ లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయటం తెలి సిందే. పహల్గాం నరమేధానికి తగిన మూ ల్యం చెల్లించాల్సి ఉంటుందని.. ఈ కిరాతకంలో పాల్గొన్న ఆ ఉగ్రవాదులు భూమ్మీద ఎక్క డ దాక్కున్నా పట్టుకుంటామని..వారు కలలో కూడా ఊహించలేని శిక్షలు విధిస్తామని స్పష్టం చేయటం తెలిసిందే. వారికి అంతమొందించేందుకు ఎంతవరకైనా సిద్ధమని ఆయన పేర్కొన్నారు. 1. వాడి ఇంటిని పేల్చేశారుప్రధాని నరేంద్ర మోడీ మాటలకు తగ్గట్లే..పహల్గాం ఉగ్రదాడిలో హస్తం ఉందని భావిస్తున్న ముగ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదుల్లో ఒకరి ఇంటిని ఐఈడీతో పేల్చేసినట్లుగా ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్ర వాదుల్లో ఒకరిగా అనుమానిస్తున్న దక్షిణ కశ్మీర్ లోని త్రాల్ కు చెందిన ఆసిఫ్ ఫౌజీ అలియాస్ ఆసిఫ్ షేక్ అనే వ్యక్తి ఇంటిని ఐఈడీతో ధ్వంసం చేశారు.2. పిలిచి మరీ వద్దని చెప్పిన నీరజ్ చోప్రాబెంగళూరులో నిర్వహించే ఒక ఈవెంట్ కు పాక్ జావెలిన్ స్టార్ నదీమ్ కు నీరజ్ చోప్రా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం గురువారం జరిగింది. ఎప్పుడైతే పహ్లగాం ఉగ్రఘటన చోటు చేసుకుందో.. ఆ కార్య క్రమానికి పాక్ జావెలిన్ ఆటగాడ్ని రావొద్దని చెప్పినట్లుగా నీరజ్ చోప్రా వెల్లడించారు. ఎన్ సీ క్లాసిక్ జావెలిన్ ఈవెంట్ కు పాక్ క్రీడాకారుడ్ని వద్దని చెప్పినట్లుగా నీరజ్ చోప్రా వెల్లడించారు. ఏ సందర్భంలో అయినా తనకు దేశమే ప్రథమ ప్రాధాన్యమని నీరజ్ స్పష్టం చేశారు.3. పాక్ మీడియా ప్రతినిధికి అమెరికా అధికార ప్రతినిధి బ్రూస్.

## రూ.లక్ష దాటిన బంగారం డిసెంబర్ నాటికి ఎంతకు పెరుగుతుందంటే



**హైదరాబాద్:** బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం లక్ష రూపాయల దగ్గర అటుఇటు కదలాడుతోంది. ఈ పెరుగుదల చూస్తుంటే, ఈ సంవత్సరం చివరినాటికి రూ. 1.20 లక్షల నుంచి రూ. 1.25 లక్షలకు చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటూ బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అసలు బంగారం ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? ఏయే కారణాలు బంగారం రేటును ప్రభావితం చేస్తున్నాయి? ఇలా పెరుగుతూ పోవడమే తప్ప తగ్గే అవకాశం లేదా? పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం.ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కొన్ని నెలల క్రితం వరకు సామాన్యులకు అందుబాటులో ఉన్న బంగారం, వెండి ఇప్పుడు మాత్రం కొనేందుకు ఆలోచించాల్సిన పరిస్థితి. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం కొనుగోలు చేసే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే.. బంగారం ధరలు మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు:ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి పరిస్థితులు నెలకొన్నాప్పుడు చాలా మంది ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడి మార్గంగా బంగారాన్ని ఎంచుకుంటారు. దీనివల్ల డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. అలాగే ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధాలు లేదా రాజకీయ అస్థిరత్వం ఏర్పడినప్పుడు ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోవడానికి భయపడి బంగారంలో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపుతారు.అలాగే డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడినప్పుడు బంగారం దిగు బడి ఖరీదుగా మారుతుంది. దీనివల్ల దేశీ యంగా బంగారం ధర పెరుగుతుంది. దాంతో పాటు ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు ప్రజలు తమ డబ్బు విలువను కాపాడుకోవడానికి బంగారం కొనుగోలు చేస్తారు. ఇది కూడా ధరల పెరుగుదలకు దారితీస్తుంది.ప్రపంచంలోని వివిధ దేశాల సెంట్రల్ బ్యాం కులు బంగారం నిల్వలను పెంచుకు ంటున్నాయి. ఇది కూడా బంగారం ధర పెరుగుదలకు ఒక కారణం. ముఖ్యంగా భారతదేశంలో పెళ్లిళ్లు, పండుగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం ఆనవాయితీ. ఈ సమయాల్లో డిమాండ్ పెరగడం వల్ల ధరలు పెరుగుతాయి.బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందా?బంగారం ధరలు ఎల్ల ప్పుడూ చెప్పడానికి లేదు.

## సింధు నదుల నీటిని ఆపడానికి భారత్‌కు ఎంత సమయం పడుతుంది



న్యూఢిల్లీ,ఏప్రిల్25: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, భారత్ పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పేందుకు ఐదు కీలక నిర్ణయాలు తీసుకుంది. భద్రతా వ్యవహారాలపై క్యాబి నెట్ కమిటీ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయం సింధు జల ఒప్పం దాన్ని నిలిపివేయడం. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతునిస్తూ ఉంటే.. ఈ ఒప్పందాన్ని అమ లు చేసేదే లేదని భారత్ తేల్చిచెప్పింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బ గా చెప్పొచ్చు. పాకిస్తాన్‌లోని సింధ్, పంజాబ్ ప్రావిన్సుల్లో 90 శాతం సాగు భూమి నీటి అవసరాల కోసం సింధు జల ఒప్పందం ద్వారా లభించే నీటి మీదనే ఆధారపడి ఉంటుంది. ఒకవేళ చీనాబ్, జీలం, సింధు వంటి నదుల నీటిని భారత్ ఆపేస్తే పాకిస్తాన్‌లో తీవ్ర సంక్షోభం ఏర్పడవచ్చు. నీరు నిలిచిపోతే పాకిస్తాన్‌లోని సాగు భూములు ఎండిపోవడమే కాకుండా, తాగునీటికి కటకట ఏర్పడుతుంది. విద్యుత్ ప్రాజెక్టులు కూడా తీవ్రంగా నష్టపో తాయి. భారత్ తీసుకున్న ఈ చర్య పాకిస్తాన్‌ను ఆర్థికంగా మరింత దిగజార్చే అవకాశం ఉంది. అయితే, సింధు జల ఒప్పందాన్ని రద్దు చేయడం అంత ఈజీనా.. భారత్ ఒక్క రాత్రిలో మూడు నదుల నీటిని ఆపగలదా.. ఈ మూడు నదులు నీటిని నిలిపేందుకు భారత్ కు ఎంత సమయం పడుతుంది.. లాంటి ప్రశ్నలకు సమాధానం ఈ కథనంలో తెలుసుకుందాం.

వాస్తవానికి భారత్, పాకిస్తాన్ 1960లో సింధు నదీ వ్యవస్థలోని నీటి వినియోగం మీద ఇక ఒప్పందం కుదు ర్చున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం సట్లెజ్, బియాస్, రావి నదుల నీటిని భారత్ ఉపయో గించు కోవచ్చు. అదే సమయంలో జీలం, చీనాబ్, సింధు నదుల నీటిపై పాకిస్తాన్ వాడుకుంటుంది. సింధు జల ఒప్పందంలో భారత్ పాకిస్తాన్‌తో చేసుకున్న ఒప్పందంలో మొత్తం నదీ నీటిలో కేవలం 20 శాతం మాత్రమే తన వద్ద ఉంచుకుంది. శాంతి కోసం భారత్ 80 శాతం నీటిని పాకిస్తాన్ వినియోగానికే వదిలేసింది.ఆ జల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం స్పష్టంగా జీలం, చీనాబ్, సింధు నదుల నీటిని పాకిస్తాన్ ఇకపై ఉపయోగించుకోకుండా అడ్డుకోవడమే. అయితే, ఇది అంత సులభమా అంటే ఏమాత్రం కాదు. ఈ నీటిని ఒక్క రాత్రిలో పాకిస్తాన్‌కు చేరకుండా ఆపడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రస్తుతం భారత్ వద్ద లేవు. ఒకవేళ భారత్ డ్యామ్‌లు నిర్మించడం ద్వారా లేదా నీటిని నిల్వ ప్రమాదం ఉంది.

## యూకే వీసా దరఖాస్తుల్లో భారీ తగ్గుదల విద్యార్థులపై తీవ్ర ప్రభావం




**యూకే:**యూకే వీసా దరఖాస్తుల సంఖ్యలో భారీ పతనం నమోదైంది. మార్చి 2025తో ముగిసిన సంవత్సరంలో కేవలం 772,200 దరఖాస్తులు మాత్రమే రాగా, అంతకు ముందు ఏడాది మార్చి 2024తో ముగిసిన సంవత్సరానికి 1.24 మిలియన్ల దరఖాస్తులు వచ్చాయి. ఇది 37 శాతానికి పైగా తగ్గుదల. నికర వలసలను తగ్గించడమే లక్ష్యంగా యూకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఈ తగ్గుదలకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ భారీ తగ్గుదల నేపథ్యంలోనూ యష్ దుబాల్ వంటి నిపుణులు మాత్రం ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవడానికి మంచి సమయం అని సూచిస్తున్నారు. ముఖ్యంగా స్కిల్డ్ వర్కర్ వీసాకు దరఖాస్తు చేసుకునే వారికి ఇది అనుకూల సమయం అని, ఈ వీసా జారీపై ఎలాంటి పరిమితి లేదని వారు పేర్కొంటున్నారు.వీసా దరఖాస్తుల్లో తగ్గుదల విద్యార్థి వీసాలపైనా స్పష్టంగా కనిపిస్తోంది. స్పాన్సర్డ్ స్టడీ వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 417,000గా నమోదైంది, ఇది అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 11 శాతం తక్కువ. సాధారణంగా ఆగస్టు, డిసెంబర్ నెలల్లో దరఖాస్తులు ఎక్కువగా ఉండే సీజనల్ ట్రెండ్స్ ఇంకా ఉన్నప్పటికీ, జనవరి 2024లో ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలు, ముఖ్యంగా విద్యార్థుల డిపెండెంట్లను తీసుకెళ్లడాన్ని పరిమితం చేయడం, దరఖాస్తుల సంఖ్యను మరింతగా ప్రభావితం చేసింది.

అయితే అన్ని వీసా కేటగిరీలలో తగ్గుదల కనిపించలేదు. ఫిబ్రవరి 2022 , ఆగస్టు 2023 మధ్య హెల్త్ అండ్ కేర్ వర్కర్ వీసా దరఖాస్తులు విపరీతంగా పెరిగాయి. కేర్ వర్కర్లను షార్టేజ్ ఆక్యుపేషన్ లిస్ట్‌లో చేర్చడం దీనికి ప్రధాన కారణం.మొత్తం మీద చూసుకుంటే యూకే ప్రభుత్వం తీసుకున్న కఠినమైన ఇమ్మిగ్రేషన్ చర్యల కారణంగా గతంతో పోలిస్తే వలస లేదా ఉన్నత విద్య కోసం యూకేను ఎంచుకునే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఇది యూకే యొక్క లేబర్ మార్కెట్ , విద్యా రంగంపై చూడాలి.

# పాక్ ఉప ప్రధాని బలుపు మాటలు



**జమ్మూకశ్మీర్:**ఒక దారుణం జరిగినప్పుడు.. అందులో తమ హస్తం లేదన్న విషయాన్ని స్పష్టం చేయాలని భావించే వేళలో ఏం చేస్తారు? ఎలా వ్యవహ రిస్తారు? లాంటి ప్రశ్నలకు సమాధానాలు అందరికి ఇట్టే అర్థమవుతాయి. పహల్గాంలో సాగిన ఉగ్రదాడి ఎంత దారుణమన్న విషయం ప్రపంచం మొత్తానికి అర్థమవుతున్న వేళ.. ఆ విషయంలో తాము ఎలా స్పందించాలన్న విషయంలో పాక్ వ్యవహరిస్తున్న తీరు చూస్తే.. భారతీయుల రక్తం మరిగేలా చేస్తుందని చెప్పాలి.పహల్గాంలో చోటు చేసుకున్న ఉగ్రదా డితో తమకు సంబంధం లేదంటూ చెబుతోంది పాకిస్థాన్. ఇలాంటి వేళలో.. గాయపడిన భారతీ యుల మనసుల్ని ఊరడించేలా వ్యవహ రించాల్సిన కనీస బాధ్యత పాకిస్థాన్ మీద ఉంటుంది. అందుకు భిన్నంగా ఆ దేశ పాలకుల తీరు ఉండటం గమనార్హం. తాజాగా పాకిస్థాన్ ఉప ప్రధాని చేసిన వ్యాఖ్యల్ని విన్నప్పుడు.. భారతీయుల రక్తం మరిగిపోయేలా ఉందని చెప్పాలి.పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ఉందన్న అనుమానాలకు బలం చేకూరే పరిణామాలు చోటు చేసుకుం టున్నా యి. ఇదిలా ఉంటే.. తాజా పరిణామాలపై ఆ దేశ ఉప ప్రధాని ఇషాక్ దార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు స్వాతంత్ర్య సమరయోధులంటూ పిచ్చి ప్రేలాపనలు చేయటం గమనార్హం. ఇస్లామాబాద్ లోని మీడియాతో మాట్లాడిన దార్ 'ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ లో పహల్గాం జిల్లాలో దాడికి పాల్పడిన వారు స్వాతంత్ర్య సమరయోధులై ఉంటారు' అంటూ అనుచిత వ్యాఖ్యలు భారతీయుల రక్తం మరిగేలా చేస్తున్నాయని చెప్పక తప్పదు. ఈ సందర్భంగా సింధూ జలాల ఒప్పం దాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంపై స్పందిస్తూ.. ఈ ఏకపక్ష నిర్ణయాన్ని తాము అంగీకరించమన్న ఆయన.. చర్యకు ప్రతిచర్య తప్పదంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ తరహా పాలకులకు కచ్చితంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అందుకు భారత్ సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పక తప్పదు.ఇదిలా ఉండగా.. పహల్గాం కిరాతక చర్య నేపథ్యంలో పాక్ తో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేస్తున్నట్లుగా భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని న్యూ ఢిల్లీ పాకిస్థాన్ కు అధికారికంగా సమాచారం ఇచ్చేసింది. భారత నీటి వనరుల కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ.. పాక్ అధికారి సయిద్ అలీ ముర్తుజాకు లేఖ పంపారు. జమ్మూకశ్మీర్ ను లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని కొనసాగిస్తోంది. ఈ భద్రతాపరమైన అనిశ్చితులు తమ హక్కులను ప్రత్యక్షంగా ప్రభావితం చేసున్నట్లుగా పేర్కొంటూ.. గతంలో చేసుకున్న ఒప్పందాన్ని తక్షణమే నిలిపేస్తు స్పష్టం చేశారు.

## ఇండియా-అమెరికా విమాన ప్రయాణం ఇక మరింత భారం..



**అమెరికా :**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన హేయమైన ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు సాధారణ ప్రజల విమాన ప్రయాణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ తీసుకున్న దౌత్యపరమైన నిర్ణయాలకు కౌంటర్‌గా, పాకిస్తాన్ ప్రభుత్వం భారతీయ విమానయాన సంస్థలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల పశ్చిమ దేశాలకు, ముఖ్యంగా అమె రికా, కెనడా, యూరప్ , ఇతర ప్రాం తాలకు వెళ్లే విమానాల ప్రయాణ సమయం పెరగడమే కాకుండా, టిక్కెట్ ధరలు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.పాకిస్తాన్ గగనతలం మూసివేతతో భారతీయ విమాన సంస్థలు సుదీర్ఘ ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తుంది. దీనివల్ల విమానాల ప్రయాణ వ్యవధి పెరుగుతుంది, అధిక ఇంధనం అవసరమవుతుంది. నిర్వహణపరమైన సమస్యలు తలెత్తుతాయి. ఇవన్నీ చివరికి ప్రయాణీకులపై అధిక ఛార్జీల రూపంలో భారం మోపనున్నాయి. గతంలో 2019లో బాలాకోట్ వైమానిక దాడుల తర్వాత పాకిస్తాన్ ఇదే విధంగా తన గగనతలాన్ని మూసివేసినప్పుడు, భారత విమానయాన సంస్థలు రూ. 700 కోట్ల కంటే ఎక్కువ నష్టాన్ని చవిచూశాయి.పాకిస్తాన్ తాజా నిర్ణయం ఉత్తర అమెరికా, యూకే, యూరప్, మధ్యప్రాచ్యం, పశ్చిమ ఆసియా, మధ్య ఆసియా , కాకసస్ ప్రాంతాలకు వెళ్లే భారతీయ విమానాలపై ప్రభావం చూపుతుంది. అయితే, ఇతర దేశాలకు చెందిన విమానయాన సంస్థలు పాకిస్తాన్ గగనతలం గుండా భారత్‌కు రాకపోకలు సాగించడానికి అనుమతి ఉన్నందున, వారికి ఇది ప్రయోజనకరంగా మారనుంది. ఢిల్లీ, లక్నో, అమృత్‌సర్ వంటి ఉత్తర భారత విమానాశ్రయాల నుండి బయలుదేరే విమానాలు గుజరాత్ లేదా మహారాష్ట్ర మీదుగా దారి మళ్లి, ఆ తర్వాత యూరప్, ఉత్తర అమెరికా లేదా పశ్చిమ ఆసియా వైపు వెళ్లాల్సి ఉంటుంది.భారతదేశంలోని ప్రముఖ విమానయాన సంస్థలైన ఎయిర్ ఇండియా, ఇండిగో ఈ పరిస్థితిపై తమ ప్రయాణీకులకు సమాచారం అందించాయి. పాకిస్తాన్ గగనతలం మూసివేత కారణంగా తమ విమాన సేవలకు అంతరాయం కలుగుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ఇండిగో కూడా తమ ప్రయా ణీకు లకు ప్రత్యామ్నాయంగా రీబుకింగ్ లేదా రీఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఇండిగో ఇప్పటికే ఢిల్లీ నుండి బాకు , టిబిలిసి వెళ్లే తన సాయంత్రం విమానాల వ్యవధిని గంటన్నర వరకు పొడిగించింది, అలాగే ఢిల్లీ-అల్మాటీ విమానాన్ని రద్దు చేసింది.2019లో పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసివేసినప్పుడు, చాలా విమానాల ప్రయాణ సమయం కనీసం 70-80 నిమిషాలు పెరిగింది. ఢిల్లీ నుండి చికాగో వెళ్లే ఎయిర్ ఇండియా విమానాలు ఇంధనం నింపుకోవడానికి యూరప్‌లో ఆగాల్సి వచ్చింది. మరోవైపు, ఢిల్లీ నుండి ఇస్తాంబుల్ వెళ్లే ఇండిగో విమానం ఇంధనం కోసం ఖతార్‌లోని దోహాలో ఆగింది. ప్రస్తుతం భారత్ , పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఈ ప్రతిష్టంభన పరిస్థితి.. భారతీయ విమాన సేవ లపై దాని ప్రభావం రాబోయే కొద్ది రోజుల్లో మరింత స్పష్టంగా తెలియనుంది. ఈ నేపథ్యంలో ప్రయాణీకులు తమ విమాన సమాచారాన్ని ఎప్పటికప్పుడు శ్రేయస్కరం.

## అండమాన్ నికోబార్ దీవుల్లో సత్తా చాటిన కూటమి..



**అండమాన్ :**అండమాన్ నికోబార్ దీవుల్లో బీజేపీ.. టీడీపీ.. జనసేన కూటమి సత్తా చాటింది. విజయపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ గా టీడీపీకి చెందిన అభ్యర్థి తాజాగా విజయం సాధించారు. ఈ మున్సిపాలిటీకి 2022-23లో ఎన్నికలు జరిగాయి. ఆ సందర్భంగా ఏ పార్టీకి అధిక్యం లభించలేదు. దీంతో.. బీజేపీ.. టీడీపీ సభ్యులు కూటమిగా ఏర్పడి ఏడాదికి ఒకరు చొప్పున ఛైర్ పర్సన్ గా ఉండాలన్న నిర్ణయం తీసుకు న్నారు.ఈ ఒప్పందంలో భాగంగా రెండేళ్లు జరిగింది. తొలి ఏడాది బీజేపీ సభ్యుడు.. ఆ తర్వాత ఏడాది టీడీపీ సభ్యుడు ఎన్నికయ్యారు. అయితే.. మూడో ఏడాది మాత్రం అక్కడ చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సభ్యుడు ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నిర్వహించిన ఎన్నికల్లో టీడీపీ సభ్యుడు హమీద్ ఛైర్ పర్సన్ గా గెలుపొందారు. బీజేపీ.. ఇండిపెండెంట్ సభ్యుడి మద్దతుగా ఆయన విజయం సాధించారు.మొత్తం 24 ఓట్లలో హమీద్ కు 15 ఓట్లు సాధించారు. దీంతో.. కాంగ్రెస్ కు చెందిన ప్రస్తుత మున్సిపల్ ఛైర్ పర్సనర్ సుదీప్ రాయ్ శర్మ ఓటమిపాలు కాగా.. టీడీపీ సభ్యుడు ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. మన మున్సిపల్ చట్టానికి.. అండమాన్ నికోబార్ లోని మున్సిపల్ చట్టానికి కాస్త తేడా ఉంది. ఇక్కడ మున్సిపల్ చట్టం ప్రకారం ఏ పార్టీకి అధిక్యం ఉన్నా లేకున్నా ప్రతి ఏడాది ఛైర్ పర్సన్ స్థానానికి ఎన్నికలు నిర్వహిస్తారు.ఈ నేపథ్యంలో ఇక్కడ ప్రతి ఏటా ఎన్నికలు అనివార్యం. టీడీపీ సభ్యుడి ఎన్నికలో కీలక పాత్ర పోషించిన వారందరికి అండమాన్.. నికోబార్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు మాణిక్యరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందిస్తూ.. ప్రజాసంక్షేమమే ఎజెండాగా టీడీపీ పని చేస్తుందని వ్యాఖ్యానించారు.

# తీవ్ర హింసాత్మకంగా మారిన వివాహం



**బహద్రాబాద్:**డైరెక్ట్ గా మేటర్ లోకి వెళ్లిపోతే హరిద్వార్ లో జరిగిన ఓ దిగ్భ్రాంతికర సంఘటనలో వధూ వరుల కుటుంబాల మధ్య హింసాత్మక ఘర్షణ చెలరేగడంతో.. ఎంతో సంతోషంగా, సంబరంగా జరగాల్సిన వివాహం కాస్తా గందరగోళంగా మారింది. ఈ ఘటనలో సుమారు 20 మంది గాయపడ్డారు.. వివాహం కూడా రద్దైపోయింది.. వధువు వేదికపై ఎదురుచూస్తుంది!అవును... హరిద్వార్ లోని బహద్రాబాద్ లో సోమవారం రాత్రి హోటల్ లో ఓ వివాహం జరగనుంది. ఈ సమయంలో మొరాదాబాద్ నుంచి వరుడి వివాహ ఊరేగింపు స్థానిక హోటల్ కు చేరుకుంది. తర్వాత సాంప్రదయ రిబ్బన్ కట్ వేడుక జరుగుతుండగా.. మరోపక్క రెండు కుటుంబాల మధ్య మాటల వాగ్వాదం ప్రారంభమైంది. దీనికి అక్కడున్నవారి నోటి దురతే కారణం అని అంటున్నారు.

ఇందులో భాగంగా... ఇరు కుటుంబాల మధ్య తొలుత వాగ్వాదం మొదలైన సమయంలో.. వరుడి తరుపు సభ్యులు కొందరు వధువు తరుపు మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని.. దీంతో పరిస్థితి మరింత దిగజారిందని చెబుతున్నారు. దీంతో... వ్యవహారం చినికి చినికి గాలివానగా మారి భౌతిక దాడులు, రాళ్లు విసురుకోవడాల వరకూ వెళ్లిందని తెలుస్తోంది.ఈ సమయంలో రెండు వైపుల నుంచి సుమారు 20 మందికి పైగా అతిథులు గాయపడ్డారని అంటున్నారు. ఇందులో భాగంగా... వరుడి వైపు నుంచి 8 నుంచి 10 మంది.. వధువు వైపున వారు కనీసం 10 నుంచి 12 మంది గాయపడ్డరని.. వారికి వైద్య సహాయం అవసరమని నివేదికలు చెబుతున్నాయి. అయితే... ఈ వ్యవహారం తెలియక వధువు వేదికపైనే ఎదురుచూసిందని చెబుతున్నారు.ఈ ఘర్షణలో వివాహ కార్యక్రమానికి వేదికగా నిలిచిన చవిచూసింది.

## గులాబీ అంబాసిడర్ లతో ర్యాలీగా వరంగల్ సభకు..



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 27వ తేదీన వరంగల్లో నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు బీఆర్ఎస్ పార్టీ హంగామా మొదలుపెట్టింది. గతంలో ఎన్నడు లేని విధంగా కనివిని ఎరుగని విధంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించాలని భావించిన బీఆర్ఎస్ అందుకు వరంగల్ ను వేదికగా చేసుకుంది.సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ హంగామావరంగల్ లోని ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభను నిర్వహించి, ఈ బహిరంగ సభ ద్వారా మాజీ సీఎం, గులాబీ అధినేత కెసిఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలోకి దిగడానికి రంగం సిద్ధం చేస్తుంది.బి ఆర్ ఎస్ నిర్వహించే సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు హైప్ క్రియేట్ చేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు.ఇప్పటికే ఎడ్లబండ్లతో ర్యాలీగా ఎల్కతుర్తి లో నిర్వహించే సభకు రావాలని ముఖ్య నేతలు గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు. ఎడ్లబండ్లతో నియోజకవర్గాలలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇక ఇదే సమయంలో గతంలో ఎంతో ప్రత్యేకంగా నిలిచిన అంబాసిడర్ కార్లతో ర్యాలీగా బి ఆర్ ఎస్ బహిరంగ సభకు వెళ్లాలని అంబాసిడర్ కార్లను సిద్ధం చేస్తున్నారు.100 గులాబీ అంబాసిడర్ కార్లతో భారీ ర్యాలీబీఆర్ఎస్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సందర్భంగా రవి యాదవ్ అనే యువనేత 100 అంబాసిడర్ కార్లను సేకరించి, ఆ కార్లకు రిపేర్లు చేయించి, వాటన్నిటికీ గులాబీ రంగు వేయించి, కెసిఆర్ స్టిక్కర్లు అంటించి ర్యాలీగా వరంగల్ బహిరంగ సభకు వెళ్లాలని సిద్ధం చేశారు. 100 అంబాసిడర్ గులాబీ రంగు కార్లు రోడ్డుపై వెళుంటే అది ప్రజలలో గులాబీ పార్టీకి ఉన్న ఇమేజ్ ని తెలియజేస్తుందని ఆ నేత భావిస్తున్నారు.బీఆర్ఎస్ సింబల్ ప్రజల మనసులో నాటుకుపోయేలా కార్ల ర్యాలీతెలంగాణ రాష్ట్రంలో సింబల్ అంబాసిడర్ కారు,

## ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులకు సీఐడీ కోర్టు షాక్



**విజయవాడ:**ఏపీలో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ముంబై నటి కాదంబరీ జెత్వానీపై వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న కేసులో ఆయన్ను సీఐడీ అరెస్టు చేసి విచారణ చేస్తోంది. ఇందులో ఆయన పలు కీలక విషయాలు వెల్లడించినట్లు తెలు స్తోంది. ఇప్పటికే రిమాండ్ లో ఉన్న ఆయన్ను తమ కస్టడీకి ఇస్తే మరిన్ని విషయాలు రాబడతామని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ పై విజయవాడ కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది.ముంబై నటి కాదంబరీ జెత్వానీపై వేధింపుల వెనుక ఎవరున్నారు ? ఆమెను వేధించేందుకు కుట్ర ఎక్కడ జరిగింది, దాన్ని ఎలా అమలు చేసారనే విషయాలపై మాజీ ఇంటెలిజెన్స్ ఛీఫ్ అయిన పీఎస్సార్ ఆంజనేయులు నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని విజయవాడ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన విజయవాడ కోర్టు.. మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ ఇవాళ ఆదేశాలు ఇచ్చింది.వచ్చే ఆది వారం, సోమవారం, మంగళవారాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పీఎస్సార్ ఆంజనేయులుపై విచారణ జరిపేందుకు సీఐడీకి అనుమతిస్తూ విజయవాడ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైలులో ఉన్న పీఎస్సార్ ఆంజనేయుల్ని సీఐడీ రేపు అదుపులోకి తీసుకోనుంది. ఇప్పటికే ఈ కేసులో అప్రూవర్ గా మారిన మరో ఐపీఎస్ విశాల్ గున్నీ ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా పీఎస్సార్ ను ప్రశ్నించే అవకాశాలున్నాయి. ఇందులో జగన్ సీఎంవో పాత్రపై సీఐడీ మరిన్ని వివరాలు రాబట్టే అవకాశం ఉంది.

## నేటి నుంచి మఠంపల్లిలో పెద్దపండుగ తిరునాళ్లు



**మఠంపల్లి :** దక్షిణ తెలంగాణలోనే అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని శుభవార్త దేవాలయం 29 వసంతాలు పూర్తయిన సందర్భంగా వార్షిక మహోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. 26 వరకు జరిగే వేడుకలకు దేవాలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. వేడుక ల్లో భాగంగా విచారణ గురువు మార్టిన్ పసల ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఆరు గంటలకు నవదిన జపములు, దివ్యబలిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు సమష్టి దివ్యబలిపూజను పీఠాధిపతులతో నిర్వహించనున్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై మరియమాత విగ్రహాన్ని ఊరేగిస్తారు. అదేవిధంగా శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో
ఈ నెల 26 నుంచి 29 వరకు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల బండలాగుట బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గాదె జయభరతరెడ్డి తెలిపారు.

## సిక్కింలో విరిగిపడిన భారీ కొండచరియలు..



**సిక్కిం:**ఈశాన్య భారతదేశంలోని ఉత్తర సిక్కింలో ప్రకృతి వైపరీత్యం కారణంగా పెద్ద సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. మున్షితాంగ్ ప్రాంతంలోని లాచెన్-చుంగ్‌తాంగ్ రోడ్డు, లెమా/బాబ్ వద్ద గురు వారం భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ విపత్తు సంభవించింది. గాంగ్టక్ నుండి చుంగ్తాంగ్ వరకూ సుమారు 100 కి.మీ. ప్రాంతంలో నిరంతర వర్షాలు కురుస్తున్నందున పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు అధికారులు.కొండచరియలు విరిగిపడిన కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 1,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారని పోలీసు అధికారులు ధృవీకరించారు. కఠినమైన వాతావరణ పరిస్థితులు, కొండచరియలు విరిగిపడటం వల్ల చుంగ్‌థాంగ్‌లో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 200 పర్యాటక వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అధికారులు ప్రయాణికులను సమీపంలోని గురుద్వారాకు తరలించి బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకూ ఉత్తర సిక్కింకు పర్యాటకులను పంపవద్దని అధికారులు అన్ని టూర్ ఆపరేటర్లను ఆదేశించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు సందర్శకులు, స్థానికులు నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో 208 మంది పాకిస్థానీయులు



**హైదరాబాద్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల సీఎంలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు వెంటనే వెళ్లిపోవాలని, పాక్ పౌరులను అనుమతించేది లేదని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు.పాక్ దేశస్తులను గుర్తించండి..రాష్ట్రంలో పాక్ దేశస్తులను వెంటనే గుర్తించి వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ఉన్న పాకిస్థానీయులపై పోలీసులు ఇప్పటికే ఫోకస్ పెట్టారు. అందుకు సంబంధించి వివరాలను కూడా సేకరించారు. తాజా సమాచారం ప్రకారం హైదరాబాద్ నగరంలో 208మంది పాకిస్థానీయులు ఉన్నట్లుగా తేల్చారు. మరో 48 గంటల్లో పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లిపోవాలని సూచించారు.

## పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వేదిక బాల భవన్



**నిజామాబాద్ :** పిల్లల్లో దాగిఉన్న సృజనా త్మకతను వెలికితీసేందుకు బాల భవన్ ఒక వేదిక అని డీఈఓ అశోక్ అన్నారు. శుక్రవారం నగరంలోని బాల భవన్ లో నిర్వహించిన ప్రత్యేక వేసవి శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ హాజరై నటరాజ విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారి మానసిక ఉల్లాసానికి జిల్లా బాలభవన్ పని చేస్తుందన్నారు. సంవత్సరం పొడువునా పుస్తకాలతో కుస్తీ పడుతున్న పిల్లలకు ఈ శిక్షణ ఆటవిడుపన్నారు. వారికి నచ్చిన అంశాల్లో వారు శిక్షణ తీసుకోవచ్చన్నారు.బాలభవన్ ఇన్చార్జి సూపరింటెండెంట్ మల్లాది ఉమా బాల, రివార్డ్స్ ప్రత్యేక వేసవి శిక్షగా తరగతుల ఇన్ చార్జిగా వ్యవహరిస్తున్న రిటైర్డ్ బాలభవన్ సూపరింటెండెంట్ విఠల్ ప్రభాకర్, బాలభవన్ శిబ్బంది సేవలను డీఈవో అభినందించారు. మెజీషియన్ జాదూ యుగంధర్ రంగనాథ్ చూపీన ఇంద్రజాల అంశాలు విశేషంగా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ సిబ్బంది వెంకట లక్ష్మి, పుష్పలత, లక్ష్మణ్, శ్వేత, శ్రీలత, లలిత, నమ్రత, సోనాలి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఎడ్లబండ్ల ర్యాలీలో ఎర్రబెల్లి దయాకర్ రావు



**హైదరాబాద్:** రైతును రాజును చేసింది కేసీఆర్ అయితే రైతు వెన్నెముక విరిచింది కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బోగస్ మాటలు చెప్పి ప్రజలను బోల్తా కొట్టించిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట 65వ డివిజన్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన ఎడ్లబండి ర్యాలీకి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు.వాళ్ళను ఓడించాలిఈ నెల 27న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎడ్లబండ్ల ర్యాలీ చేపట్టిన గ్రామాల్లో ప్రచారం చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మోసపూరిత కాంగ్రెస్ మాటలు వినే తాము మోసపోయామని ప్రజలు అంటున్నారన్నారు. కేసిఆర్ ఒక విజన్ తో పని చేస్తే ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవగాహన లోపంతో ఉందన్నారు. బోగస్ మాటలు చెప్పి ప్రజలను బోల్తా కొట్టించిన ఈ కాంగ్రెస్ పార్టీని భవిష్యత్ ఎన్నికల్లో ఓడించాలన్నారు.భూముల రేట్లు పెంచి మనలను అభివృద్ధి చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అయితే, ఆ భూముల రేట్లు మొత్తం పడిపోయేలా చేసి నాశనం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రానున్న స్థానిక ఎలక్షన్లో మన సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 27 న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.ఈసారి ఎన్నికలొస్తే బీఆర్ఎస్ 100 స్థానాల్లో గెలుస్తుందన్నారు.గొప్ప విజన్ ఉన్న నాయకులు ఇద్దరే ఇద్దరుఈ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఒక గొప్ప విజన్ ఉన్న నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు.నాకు తెలిసి ఇద్దరే గొప్ప విజన్ ఉన్న నాయకులు నాడు ఎన్టీఆర్, ఇప్పుడు కేసీఆర్ అన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రజల సంక్షేమం కోసం పథకాలు పెట్టారన్నారు.ఎన్టీఆర్, కేసీఆర్ ప్రజా సంక్షేమానికి పని చేశారువాటి కొనగింపుగా రైతులకోసం సాగునీరు కరెంట్ కోతలు లేకుండా రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా పెట్టిన గొప్ప నాయకులు కెసిఆర్ అన్నారు. ఫింఛన్లు పెట్టింది ఎన్టీఆర్ అయితే, దాన్ని పెంచి ఆసరా అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు. పింఛన్లు ఎగ్గొట్టేది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.తండాలను గ్రామపంచాయతీలు చేసిన మహోన్నతమైన వ్యక్తి మన కేసీఆర్ అని కొనియాడారు.రైతు బంధు ఎగ్గొట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంకెసిఆర్ ముందు చూపుతో తండాలను గ్రామపంచాయతీలు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదన్నారు. రైతుబంధు ఎగ్గొట్టిన ఈ మోసపూరిత ప్రభుత్వాన్ని నీలదీయండి అని ఎర్రబెల్లి పిలుపునిచ్చారు. ప్రజలు ఏదో ఈ మోసపూరిత హామీలకు మోసపోయి కాంగ్రెస్ కు ఓటేసారని వారికి అర్థమైందన్నారు.వారిని కూడా చైతన్యవంతం చేసి రైతులకు జరుగుతున్న నష్టానికి మనం అండగా నిలిచి ప్రతి ఒక్కరిని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్నది మన ప్రభుత్వమే అని, కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కష్టపడాల్సిన బాధ్యత ఉందన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.ఈ రజతోత్సవ మహాసభను విజయవంతం రావు.

## కేశినేని నానికి 100 కోట్ల పరువునష్టం నోటీసులిచ్చిన కేశినేని



**విజయవాడ:**విజయవాడలో కేశినేని సోదరుల మధ్య వివాదం మరింత ముదిరింది. ఇప్పటికే విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇలాంటి తరుణంలో విశాఖలో కూటమి ప్రభుత్వం ఉర్సా క్లస్టర్స్ కు చౌకగా చేసిన భూకేటాయింపుల వెనుక కేశినేని చిన్ని ఉన్నారంటూ నాని చేసిన ఆరోపణలు సంచలనం రేపాయి. దీనిపై స్పందించి ఉర్సా క్లస్టర్స్ కు భూకేటాయింపుల్ని చిన్ని సమర్థించుకున్నారు. అంతే కాదు తనపై ఆరోపణలు చేసిన సోదరుడు నానికి పరువు నష్టం నోటీసులు పంపారు.ఉర్సా క్లస్టర్స్ కు విశాఖలో కేటాయించిన భూమిని రద్దు చేయాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు కేశినేని నాని గతంలో లేఖ రాశారు. ఇందులో కేశినేని చిన్నితో ఉర్సా క్లస్టర్స్ ప్రమోటర్స్ కు ఉన్న సంబంధాన్ని ప్రస్తావించారు. ఇప్పుడు ఇదే అంశంపై చిన్ని తన సోదరుడు నానికి 100 కోట్ల మేర పరువునష్టం నోటీసులు పంపారు. ఐదు రోజుల్లోగా తనపై చేసిన ఆరోపణలకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే 100 కోట్ల రూపాయల మేర పరువునష్టం దావా వేయనున్నట్లు అందులో కేశినేని చిన్ని నానిని హెచ్చరించారు.అయితే ఈ నోటీసుల్ని నాని లైట్ తీసుకున్నారు. నువ్వు 100 కోట్లకు కాదు లక్ష కోట్లకు పరువు నష్టం దావా వేసినా ప్రజల సంపద దోచుకునే వారి పై నా పోరాటం ఆగదు అంటూ కేశినేని నాని ఇవాళ ట్వీట్ చేశారు. అంతే కాదు కేశినేని చిన్ని తనకు పంపిన పరువు నష్టం దావా నోటీసుల్ని కూడా ఎక్స్ లో పోస్టు చేశారు. విజయవాడ సిట్టింగ్ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నుండి తనకు ఇప్పుడే లీగల్ నోటీసు అందిందని, ఆయన పరువు నష్టం కోసం రూ.100 కోట్లు డిమాండ్ చేశారని తెలిపారు.ఇవన్నీ తాను గౌరవనీయ ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖలో చట్టబద్ధమైన ప్రశ్నలు లేవనెత్తినందున ఇచ్చారన్నారు. విజయవాడ ప్రజలకు 10 సంవత్సరాలు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే గౌరవం తనకు లభించిందని, మరియు తాను జవాబుదారీతనం, పారదర్శకత, నిజాయితీతో పాలన చేశానని గుర్తుచేశారు. .సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో ప్రతి మాటకు నేను కట్టుబడి ఉన్నానని తెలిపారు.ఇది కేవలం లీగల్ నోటీసు కాదని, ఇది విమర్శలను బెదిరించడానికి, మౌనంగా ఉంచడానికి, నోరు మూయించడానికి స్పష్టమైన ప్రయత్నమని కేశినేని నాని తెలిపారు. కానీ తాను మౌనంగా మాత్రం ఉండనన్నారు. ప్రభుత్వ కార్యాలయం ప్రజా పరిశీలనతో వస్తుందని, భూ లావా దేవీలు, పేర్ల దుర్వినియోగం, ఆరోపించిన అక్రమాల గురించి ప్రశ్నలు లేవనెత్తినప్పుడు, సమాధానాలు ఆశించబ డతా యన్నారు. బెదిరింపులు కాదన్నారు.తాను ఈ నియోజకవర్గానికి గర్వంగా సేవ చేసానని కేశినేని నాని తెలిపారు. తాను దేని కోసం నిలబడ్డానో తనకు తెలుసని, తాను ఇప్పుడు దేనికి వ్యతిరే కంగా నిలబడుతున్నానో కూడా తెలుసని వెల్లడించారు. తాను భయంతో కాదని, వాస్తవాలతో మౌనంగా కాదు, బహిరంగంగా స్పందిస్తానన్నారు. ఖచ్చితంగా, రాజీతో కాదన్నారు. నిజం బెదిరింపులకు భయపడదని, తాను కూడా భయపడనన్నారు.

## 'నుదిటిన బొట్టు కడిగేసి అల్లాహ్ అని వేడుకున్నాం'



**కాశ్మీర్:**పహల్గాం ఉగ్రదాడితో కళ్లముందే తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి బాధ వర్ణనాతీతంగా మారింది. ఆ భయానక దృశ్యాలను తలచుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తోంది. కుటుంబంతో హాయిగా కాశ్మీర్ అందాలను చూసొద్దామని వెళ్లిన తమకు దేవుడు మోయలేని శిక్ష విధించాడని రోదిస్తున్నారు. ఉగ్రమూకల మారణహోమంలో మృతి చెందిన ఏ కుటుంబాన్ని కదిపినా కంట కన్నీళ్లే కనిపిస్తున్నాయి. అలాంటి కథే విశాఖ వాసి చంద్రమౌళిది కూడా. ఆయన మరణాన్ని కళ్లముందే చూసిన ఆయన బంధువులు ఏం చెప్పారు?జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో విశాఖపట్నానికి చెందిన జేఎస్ చంద్రమౌళి ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నిలిపింది. ఆయన భౌతిక కాయానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు బుధవారం నివాళులు అర్పించారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సైతం నివాళులు అర్పించారు. అయితే ఉగ్రవాదులు తమను చుట్టుముట్టినప్పుడు జరిగిన భయానక దృశ్యాలను అక్కడి నుంచి ప్రాణాలతో బయటపడిన ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.'నుదిటిన బొట్టు ఉంటే హిందువులం అని.. మమ్మల్ని చంపేస్తారని అక్కడ చెరువులోని నీటితో మా ముఖాలు కడిగేసుకున్నాం. అల్లాహ్ నామం జపించాం. తుపాకీ కాల్పులకు గుండె అదిరింది. చంపేస్తారేమో అని అనుకున్నాం. అని పహల్గాం దాడిలో ప్రాణాలతో బయటపడిన విశాఖకు చెందిన సుచిత్ర ఓ ప్రముఖ న్యూస్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. చంద్రమౌళి కుటుంబంతో పాటు శశిధర్, అప్పన్న కుటుంబాలు ఈ నెల 18న కాశ్మీర్ విహారయాత్రకు బయలుదేరారు. ఈ నెల 25న అందరూ విశాఖకు తిరిగి రావాల్సి ఉంది. కానీ దురదృష్టవశాత్తూ ఏప్రిల్ 22న పహల్గాం దాడిలో చంద్రమౌళి ప్రాణాలు కోల్పోవడం వాళ్లు జీర్ణించుకోలేక పోతున్నారు.చంద్రమౌళిని ఉగ్రవాదులు చుట్టుముట్టినప్పటి దృశ్యాలను శశిధర్ భార్య సుచిత్ర వెల్లడించారు. 'ఉగ్రవాదులు కాల్పులు మొదలు పెట్టగానే భయపడి టాయిలెట్స్ వెనుక దాక్కున్నాం. అక్కడ ఓ వ్యక్తి అక్కడున్న ఫెన్సింగ్ కింద నుంచి దూరి పారిపోవడం గమనించాం. అలా చేస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని భావించాం. నాకు ఫెన్సింగ్ కింద నుంచి రావడం తెలియకపోతే చంద్రమౌళినే సహాయం చేశారు. ఆ తర్వాత ఆయనొక వైపు, మేం మరో వైపు పరిగెత్తాం. చంద్రమౌళిని ఉగ్రవాదులు చుట్టుముట్టినప్పుడు నేను సమీపంలోనే ఉన్నాను. కానీ తలతిప్పే ధైర్యం చేయలేదు. అప్పుడే చంద్రమౌళిని కాల్చేశారు. ఆయన్ను చూస్తే పడుకుండిపోయినట్లు కనిపించారు. ఉగ్రవాదులకు భయపడి ఆయన అలా చేశారేమో అనుకున్నా. కానీ తుపాకీ కాల్చినప్పుడు బుల్లెట్ ధాటికి చెట్టు బెరడు విరిగి మా వైపు దూసుకొచ్చింది' అని సుచిత్ర కన్నీటి పర్యంతం అయ్యారు.

## హై అలర్ట్.. ఏపీ, తెలంగాణలో భారీగా రైళ్లు రద్దు




**హైదరాబాద్:** నిత్యం రైల్వేల్లో వేల మంది ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఖర్చు తక్కువగా ఉండటం కారణంగా సామాన్య ప్రజలు రైలు ప్రయాణానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. అయితే తాజాగా రైల్వే ప్రయాణికులకు రైల్వేశాఖ బిగ్ షాక్ ఇచ్చింది. . ఏప్రిల్‌లో రైల్వే శాఖ అనేక రైళ్లను రద్దు చేసింది. అదే విధంగా మే నెలలో కూడా కొన్ని రైళ్లను రద్దు చేసింది. ఈ మేరకు మే నెలలో కూడా ఏపీ, తెలంగాణల మీదుగా వెళ్లే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. వివిధ కారణాల వల్ల ఈ రైళ్లను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది.రద్దు అయిన రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి..రైలు నంబర్ 15030 పూణే-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 26 ఏప్రిల్, 03 మే 2025న రద్దురైలు నంబర్ 15046 ఓఖా-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 27 ఏప్రిల్, 04 మే 2025న రద్దురైలు నంబర్ 15065 గోరఖ్‌పూర్-పనవేల్ ఎక్స్‌ప్రెస్ 24, 25, 27, 28, 29 ఏప్రిల్, 01, 02, 04 మే 2025న రద్దురైలు నంబర్ 12590 సికింద్రాబాద్-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 01 మే 2025న రద్దురైలు నంబర్ 12591 గోరఖ్‌పూర్-యశవంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 26 ఏప్రిల్ 2025న రద్దురైలు నంబర్ 12597 గోరఖ్‌పూర్-ఛత్రపతి శివాజీ మహారాజ్ ట. ఎక్స్‌ప్రెస్ 29 ఏప్రిల్ 2025న రద్దురైలు నంబర్ 11037 పూణే-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 02 మే 2025న రద్దురైలు నంబర్ 11038 గోరఖ్‌పూర్-పూణే ఎక్స్‌ప్రెస్ 03 మే 2025న రద్దురైలు నంబర్ 12511 గోరఖ్‌పూర్-కొచ్చువెలి ఎక్స్‌ప్రెస్ 27 ఏప్రిల్, 01, 02, 04 మే 2025న రద్దురైలు నంబర్ 12512 కొచ్చువెలి-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 30 ఏప్రిల్, 04, 06, 07 మే 2025న రద్దురైలు నంబర్ 12598 ఛత్రపతి శివాజీ మహారాజ్ ట.-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 30 ఏప్రిల్ 2025న రద్దురైలు నంబర్ 15017 లోకమాన్య తిలక్ ట.-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 27 ఏప్రిల్ నుంచి 03 మే 2025 వరకు రద్దురైలు నంబర్ 15018 గోరఖ్‌పూర్-లోకమాన్య తిలక్.

## చైనాకు షాక్.. ఇక ఇండియాలోనే ఐఫోన్ల తయారీ



**అమెరికా:**అమెరికా వర్సెస్ చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, ఒకరిపై ఒకరు భారీగా సుంకాలు విధించుకుంటుండటంతో ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులు గణనీయమైన మార్పులకు లోనవుతున్నాయి. ఈ నేపథ్యంలో టారిఫ్‌ల భారం నుండి తప్పించుకోవడానికి.. సరఫరా గొలుసులను విస్తరించడానికి టెక్ దిగ్గజం యాపిల్ ఒక కీలకమైన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.., అమెరికా మార్కెట్‌లో విక్రయించే ఐఫోన్‌ల తయారీ మొత్తాన్ని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తోంది.వివిధ ఆంగ్ల మీడియా కథనాల ప్రకారం.., యాపిల్ తన అమెరికా మార్కెట్ కోసం ఉద్దేశించిన ఐఫోన్ల ఉత్పత్తి ప్రక్రియను పూర్తిగా భారత్ కేంద్రంగానే జరిగేలా వ్యూహాలు రచిస్తోంది. 2026 నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం.., అమెరికా వెలుపల తయారవుతున్న ఐఫోన్‌లలో దాదాపు 80 శాతం చైనాలో ఉత్పత్తి అవుతుండగా, భారత్ వాటా కేవలం 14 శాతం మాత్రమే ఉంది.అయితే చైనా నుంచి అమెరికాకు ఐఫోన్లను దిగుమతి చేసుకుంటే దాదాపు 145 శాతం వరకు అధిక సుంకాలు చెల్లించవలసి వస్తోంది. ఈ అధిక వ్యయం యాపిల్‌పై ఆర్థిక భారాన్ని పెంచుతోంది. దీని కారణంగా అమెరికా మార్కెట్‌లో చైనా , భారత్‌లో తయారయ్యే ఐఫోన్‌ల ధరల మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని అధిగమించి సుంకాల భారం తగ్గించుకోవడానికి యాపిల్ తన తయారీ కేంద్రాన్ని పూర్తిగా భారత్‌కు మార్చాలని యోచిస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే భవిష్యత్తులో అమెరికా మార్కెట్‌లో 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్‌లే దర్శనమిస్తాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి ఎన్నికైనప్పటి నుంచి చైనాతో వాణిజ్యపరమైన విభేదాలు తీవ్రమయ్యాయి. దీని ఫలితంగా యాపిల్‌తో సహా అనేక బహుళజాతి సంస్థలు చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకొని, బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రాల కోసం అన్వేషణ ప్రారంభించాయి.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బి ఆర్ ఎస్ రజతోత్సవ మహా సభ వేళ ట్రాఫిక్ మళ్ళింపు



**ఉమ్మడి వరంగల్** :ప్రయాణికులకు మరియు వాహన దారులకు పోలీస్ వారి విజ్ఞప్తిప్రయాణికులకు తెలియజేయునది తేది 27-04-2025 రోజున ఎల్కతుర్తి గ్రామం మరియు మండలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహా సభ ఉన్నందున మధ్యాహ్నం 12.00 గంటల నుండి రాత్రి 12.00 గంటల సమయం లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనైనది. ఇట్టి సమయంలో ప్రయాణికులకు మరియు వాహన దారులకు ఇబ్బంది కలగకుండా దారి మల్లించనైనది. ప్రయాణికులు మరియు వాహన దారులు ఈ క్రింద సూచించిన దారులలో ప్రయాణించి సహకరించాలి. దారి మళ్ళింపులు I కరీంనగర్ నుండి హన్మకొండ, వరంగల్ వయా: పరకాల క్రాస్ రోడ్ (హుజురాబాద్), ఉప్పల్, కమలాపూర్, అంబాల, ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి ఓ ఆర్ ఆర్ II). వరంగల్, హన్మకొండ నుండి కరీంనగర్.వయా: హన్మకొండ, ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి ఓ ఆర్ ఆర్, అంబాల, కమలాపూర్, ఉప్పల్, పర్కాల్ క్రాస్ రోడ్ (హుజురాబాద్), కరీంనగర్.III ). సిద్దిపేట నుండి హన్మకొండ వయా : సిద్దిపేట, జనగాం, హన్మకొండ. IV). హుస్నాబాద్ నుండి హన్మకొండ వయా : హుస్నాబాద్, తరిగొప్పుల, హన్మకొండ V). హుస్నాబాద్ నుండి హన్మకొండ వయా: ముల్కనూర్, కొత్తకొండ, వేలేరు, మల్లికుదుర్ల, క్యాతంపల్లి, పెద్ద పెండ్యాల, హన్మకొండ.VI). హన్మకొండ నుండి హుస్నాబాద్ వయా: హన్మకొండ, పెద్ద పెండ్యాల, క్యాతంపల్లి, మల్లికుదుర్ల, వేలేరు, కొత్తకొండ, ముల్కనూర్ మీదుగా వాహనాలను మల్లించడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ వెల్లడించారు.

# అధికారులకుఎలనో క్రిస్టియన్ల మీద అంత ప్రేమ




**పులివెందుల :** పులివెందులలోని అధికారులకుఏలనో క్రిస్టియన్ ల మీద అంత ప్రేమ? పులివెందులలో క్రిస్టియన్లు అయితే చాలు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఉచితంగా ఫ్లెక్సీలు కట్టుకోవచ్చు మైక్ పర్మిషన్ లేకుండా సువార్తలు చేసుకోవచ్చు అనుమతులు లేకుండా చర్చిలో నిర్మించుకోవచ్చు ఇంకా అవసరమైతే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చర్చిలు కూడా నిర్మించుకోవచ్చు అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన చర్యలు మాత్రం శూన్యం మిగతా మతాలకు ఇటువంటి సదుపాయాలు ఎందుకు అధికారులు కల్పించడం లేదు ఈ లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక! అంటూ ప్రజలు వాపోయారుద

# సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి ఉదారత్వం



**గుడిపల్లి**: గుడిపల్లి మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన, దోస పాటి కర్ణయ్య, నాలుగు సంవత్సరాల క్రితం ప్రమాదవశత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో,తన ఎడమ కాలుని కోల్పోయాడు. భార్య ముగ్గురు చిన్నారులు కలిగిన కర్ణయ్య, కుటుంబ పోషణ భారమై, కృత్రిమ కాలు పెట్టించుకోలేక, నాలుగు సంవత్సరాలుగా ఒంటి కాలపై జీవనం కొనసాగిస్తున్నాడు. స్థానికుల సమాచారం మేరకు, అతని ఇంటి వద్దకు చేరుకున్న సిఎస్ ఫౌండేషన్ గోలిగిరి,ఆయన కుటుంబ పరిస్థితులు చూసి చలించి పోయి. నీకు నేనున్నా నంటూ భరోసానిస్తూ, తన కాళ్లపై తన నిలబడి ఆత్మ విశ్వాసంతో, జీవనం కొనసాగించేలా, నేడు అతనికి తన సొంత ఖర్చులతో కృత్రిమ కాలును అమర్చి తన ఊదరత్వాన్ని చాటుకున్నారు. తనకు తన కుటుంబానికి,అండగా నిలిచిన,గోలి గిరి గారికి,కర్ణయ్య కుటుంబ సభ్యులు,మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మద్దిమడుగు అచ్యుత్ కుమార్, పోలే మహేందర్, దోసపాటి ధనరాజ్, మల్లయ్య, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడు కుటుంబానికి ఆర్థిక సాయం



. **కొండపాక మండల్:** ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రి బురుజు కింది కనుకయ్య కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ సెంట్రింగ్ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాని కి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు,50 కిలోల బియ్యం కనకయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కాటమయిన బాలయ్య,కొండపాక మండల అధ్యక్షులు జక్కుల కిషన్, వల్ల గల కరుణాకర్, లచ్చొళ్ళు భూమయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఉగ్ర దాడి నిరసిస్తూ జామ మసీద్ ముందు నిరసన తెలిపిన మైనారిటీ నాయకులు



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 25:** జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చేగుంట మండల మైనార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని జామ మసీదు వద్ద కమిటీ అధ్యక్షులు (సదర్ )ఆధ్వర్యంలో ఉగ్ర దాడిని నిరసిస్తూ నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఉగ్రవాదులు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని, అటువంటి వారిని ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం మరింత కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షకీల్, రహీముద్దీన్, అలీ, అన్వర్, జలీల్, అజీం, నయీమ్, హుసేని, ఇలియాస్, జమీల్, ఖలీల్ ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గాదె రామారావు ను పరామర్శించిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు కల్లూరు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు



**సత్తుపల్లి ఏప్రిల్ 25:**ఖమ్మం జిల్లా వేంసూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె ప్రసాద్ తండ్రిగారైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె రామారావు ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ మరియు కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె వైద్య శిబిరం



**నేరేడుచర్ల :** నేరేడుచర్లలో మెగా ఉచిత వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతి హాస్పిటల్, మిర్యాలగూడ వారి సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో గుండె, గ్యాస్ట్రో, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ళ నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలపై ప్రముఖ వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామస్వామి,జ్యోతి హాస్పటల్ యాజ మాన్యం డాక్టర్ మువ్వ రామారావు మాట్లాడుతూ "ప్రస్తుతం గుండెపోటు వల్ల మరణాలు అధికమవుతున్నాయి. అలాంటి పరిస్థితుల్ని ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించగలిగితే గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ప్రజలు ఈ క్యాంపులను ఉపయోగించుకొని ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి యూసుఫ్, -జోన్ చైర్మన్, చల్లా ప్రభాకర్ రెడ్డి - చార్టర్ ప్రెసిడెంట్, కొణతం సీతారాంరెడ్డి - డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు, హాస్పటల్ యాజమాన్యం %ాఖ% సైదా, లయన్స్ క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి,బసవ కోటేశ్వరరావు, మరియు లాయర్ విశ్వనాథం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి "భూ భారతి"

**-సిద్దిపేట ఆర్డీవో సదానందం**






**, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని రైతు వేదికల్లో భూ భారతి -ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో సదానందం, ఎంపీడీవో మహబూబ్ అలీ, ఎమ్మార్వో సమీర్ అహ్మద్ ఖాన్, లతో కలిసి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి, హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్వేతా వెంకటాచారి,మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. అనంతరం ఆర్డీవో సదానందం మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని, అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ - 4(4) ప్రకారం.. ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ, లేదంటే సర్వే నంబర్ మారిపోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ లకు దరఖాస్తు చేసుకొని, ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే, ఈ మేరకు వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అలాగే ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులో, ఆర్డీఓ సదానందం , ఎంపిడిఓ మహబూబ్ అలీ, తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్ , ఆర్ ఐ బొంగురం రాజేందర్, ఏఈఓ రవళి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



**చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంత్యోదయ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసంలో 5శాతం ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం లొ 150 రోజుల పనిదినాలు కల్పించాలనీ అయన డిమాండ్ చేశారు,ఈ రోజు వికలాంగుల సంఘం చేర్యాల మండలం అధ్యక్షులు తుమ్మలపల్లి అనిల్ ఆద్వర్యంలో చేర్యాల మండలం లోని వికలాంగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని మరియు మేము చేసే పోరాటాలకు సీపీఎం పార్టీ గా మాకు మద్దతు తెలియజేయాలని,కొరుతు స్థానిక సిపిఎం పార్టీ కార్యాల యం కు వచ్చి జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు,అనంతరం వారిని ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. 16నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఎ ఒక్క హామీని ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో వికలాంగుల పెన్షన్స్ పెంపు కోసం నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కొత్తగా దరఖాస్తు చేసిన 24.85లక్షల పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, 25శాతం అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి వికలాంగునికి యూనిక్ డిసెబుల్డ్ ఐడి కార్డు జారీ చేయాలని డిమాండ్ చేశారు. 21రకాల వైకల్యాలు కలిగిన వారికి సర్టిఫికెట్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆయుష్మాన్ భారత్‌లో వికలాంగులను చేర్చాలని అయన డిమాండ్ చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేదుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. చేర్యాల లో వారికీ కమ్యూనిటి భవనం నిర్మించాలనీ అయన డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో CPM సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో,CPM చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, బోయినీ మల్లేశం, తాడూరు నర్సింలు, యాడారం బ్రమ్మయ్య, వికలాంగు లు తదితరులు పాల్గొన్నారు

# ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి అనిల్ కుమార్

**తిరుపతి జిల్లా:**ప్రజల హక్కుల కోసం పోరాడే వేదికల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, నిజంగా ప్రభావవంతంగా పనిచేసే సంస్థలు మాత్రం అరుదు. అలాంటి సంస్థల్లో అగ్రగామిగా నిలుస్తోంది ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్. ఈ సంస్థ గవర్నమెంట్ అధికారులకు ఇబ్బందులు కలిగించకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా తటస్థంగా పనిచేస్తోంది. ఆర్.టి.ఐ చట్టం ద్వారా సమాచారం పొందడం ద్వారా సామాన్య ప్రజానీకానికి స్వచ్ఛమైన పాలన గురించి అవగాహన పెంచే దిశగా ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోంది. ప్రజల హక్కులను సమర్థవంతంగా కాపాడటంలో, ప్రభుత్వ పాలనలో పారదర్శకత తీసుకురావడంలో ఈ సంస్థ పాత్ర ఎంతో గొప్పది. ఇది అధికారుల పనితీరుపై దాడి చేయడం కాదు, గానీ వారి విధుల్లో ఉండే లోపాలను పద్ధతిగా వెల్లడించి, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం. ప్రభుత్వ శాఖలు, అధికారులు, మరియు ప్రజల మధ్య వారధిగా నిలబడి ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ పని చేస్తోంది. ఈ సంస్థ వెనుక ఉన్నదీ ఒక స్పష్టమైన లక్ష్యం సమాజానికి సమాన న్యాయం అందించాలి. ప్రతి పౌరునికి గౌరవం కలిగే విధంగా పాలన జరగాలి" అనే ధ్యేయంతో ముందుకెళ్తోంది. పలు సంఘటనల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఈ సంస్థ, వాటిని పరిష్కరించే దిశగా గవర్నమెంట్ యంత్రాంగాన్ని కార్యాచరణలోకి తేవడంలో విజయవంతమైంది. ఇది సంస్థ విశ్వసనీయతకు నిదర్శనం. పారదర్శకత, న్యాయం, సామాజిక బాధ్యత అనే విలువలతో ముందుకెళ్తున్న ఆర్.టి.ఐ ఫైట్ ఫర్



సోషల్ జస్టిస్ ఇంకా మరెన్నో జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో సాగు తోంది అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణి కోట నాగ శ్రీనివాస అనిల్ కుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు.

# మర్రి మంద గ్రామంలో కన్నుల పండుగగా...... శ్రీలక్ష్మి హరిగ్రీవ స్వామి విగ్రహ ప్రతిష్ట.......





**ఏర్పేడు మండలం.:**తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మర్రి మంద గ్రామంలో గురువారం సాయంత్రం నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ హరి గ్రీవ స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టాపన, మహా కుంభాభిషేక మహొూత్సవ ఆహ్వాన కరపత్రాలను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వన్యకుల క్షత్రియ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి పాలెం తేజోవతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహాసంకల్పంతో ఎంతో అరుదైన ఆలయాన్ని నిర్మించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వన్నె కుల క్షత్రియ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ తేజో వతి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోనే ఎంతో అరుదైన అద్భుతమైన శ్రీలక్ష్మి హరిగ్రీవ దేవస్థానంలో గ్రామ దేవత అయిన బంగారమ్మ, శ్రీ వాంఛ కల్ప లత గణపతి, శ్రీ వైద్యనాథ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ప్రతిష్టించడం మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే మహాకుంభాభిషేక మహొూత్సవాన్ని విజయవంతం చేసి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు కలతూర్ గోపాల్ రెడ్డి, చిన్నా మునిరెడ్డి, ఏకాంబర రెడ్డి, బలరామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, కేశవులు , మురళీకృష్ణ రెడ్డి, ఉమాపతి రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శిల్పారెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**సత్తుపల్లి ఏప్రిల్ 25:**సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాశ్మీర్లో జరిగిన ఉగ్ర ఉన్మాదానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ లష్కర్ ఏ తోయిబా సంస్థకు చెందిన కొంతమంది ముష్కరులు పర్యాటక కేంద్రం జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్ గావ్ లో పర్యాటకులను టార్గెట్ చేసుకుంటూ ఐడి కార్డుల ఆధారంగా 28 మందిని అత్యంత దారుణంగా హతమార్చి ఇందులో కొందరిని భార్య పిల్లల ముందే అత్యంత దారుణంగా హతమార్చి ముంబై దాడులను తిరిగి పునరావృతం చేసిన పరిస్థితి ఏర్పడిందన్నారు .దీనంతటికీ బిజెపి తమ హిందూ మతోన్మాదం జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ విధానాలే నేటి ఉన్మాదానికి కారణమని అన్నారు .దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ఏ ఉన్మాదాన్ని అయినా కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించి తీరుతుందని దాన్ని రెచ్చగొట్టి పెంచి పోషించే విధానాలను కేంద్రంలో ఉన్న బిజెపి ఓట్ల కోసం దేశవ్యాపితంగా మైనర్ గా ఉన్న ముస్లింలపై క్రిస్టియన్ లపై ఆదివాసీలపై చేస్తున్న దాడుల ను ప్రతీకార చర్యగా ఈ దాడి జరిగిందన్నారు. ఈ విధానాల వల్ల మరిన్ని దాడులు జరిగే ప్రమాదం ఉందని లౌకిక శక్తులు అభ్యుదయవాదులు దీన్ని ముక్తకంఠం తో ఏ మత ఉన్మాదాన్ని అయినా ఖండించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతమండల కమిటీ సభ్యులు అయినంపుడి సనందన్ రావు,ఎలగం కృష్ణయ్య ,ఎలగం రాములు ,కువారపు లక్ష్మణరావు ,రేసు లక్ష్మి ,రేగుల గంగులు ,నారాయణమ్మ ,ముత్తి నారాయణమ్మ, అరవింద్ ,వెంకటరమణ, రాజమ్మ ,వెంకమ్మ ,పూజ భద్రం పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ పంటతో రైతుకు మరింత ఆదాయం

**శంకరంపేట్ ఏప్రిల్ 26** ఆయిల్ పామ్ పంట సాగుతో రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని లివ్ పామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ అన్నారు. శుక్రవారం గొట్టిముక్కుల గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి, మొక్క జొన్న, పత్తి పంటల్లో స్వల్పకాలికంగా ఆదా యాన్ని పొందుతున్నప్పటికీ దీర్ఘకాలికంగా రైతు ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా ఆయిల్పామ్ సాగుతోనే సాధ్యమని తెలి పారు. ప్రభుత్వం డ్రిప్ కు మరియు మొక్కలకు అధిక మొత్తంలో రాయితీలను ఇవ్వడం వలన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాలని తెలిపారు.ఆయిల్ పామ్ పంట సాగు చేయడం వలన నాటిన మూడు సంవత్సరాల తరువాత నుండి 35 సంవత్సరాల వరకు నిరంతరాదాయం ప్రతి నెల కి



పొందవచ్చు. పంట సాగుకు ప్రభుత్వ రాయితీలు అనగా పంట సాగుకు కావాల్సిన డ్రిప్ ఎకరాకి %బాజ/జా% వాళ్ళకి 100% సబ్సిడీ. %దీజ / వాజ% వాళ్ళకి 90 % సబ్సిడీ అందించడం జరుగుతుంది. అలానే పంట సాగుకు ఒక ఆయిల్ పామ్ మొక్క కేవలం 20 రూపాయలకు మాత్రమే సబ్సిడీ లో పొందవచ్చు.ఏ పంటకి లేని విధంగా ఎకరానికి 4200 రూపాయలు ప్రతీ సంవత్సరం ఉద్యాన శాఖ అంతర పంటల సాగుకు అందిస్తుంది. పంట ఫలసాయం మధ్య దళారీలు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కంపెనీ వారిచే నేరుగా కొనుగోలు చేసిన తర్వాత 10 రోజుల్లో పేమెంట్ రైతుల ఖాతాలో నేరుగా జమ చేయబడుతుందని అంతర పంటల ద్వారా ఆదాయం (వరి తప్పించి ఏ పంట అయినా అంతర పంటగా వేసుకోవచ్చు) పొందవచ్చని తెలిపారు. సదస్సులో వ్యవసాయ విస్తరణ అధికారి వినీత్, సెక్రటరీ సంగమేశ్వర్ మరియు రైతులు పాల్గొన్నారు. ఆయిల్ పామ్ పంట పైన అసక్తి గల రైతులు సంప్రదించవలసిన నంబరు

# వికారాబాద్ జిల్లాలో
## దారుణం చోటుచేసుకుంది

**- కట్టుకున్న భార్య ను దారుణంగా హత్య చేసిన భర**

**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 26 పరిగి :** వికారాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో తన భార్య ను దారుణంగా హత్య చేసి తన ఇంట్లోనే ఆమెపై పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన వికారాబాద్ జిల్లా దారూర్ మండలం రాజాపూర్ లో చోటుచేసుకుంది.ఇట్టి విషయాన్ని గమనించిన స్థానికులు,వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని




తన భార్యను ఎందుకు హత్య చేశాడని కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తమన్నారు.పోలీసులు

# పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో

**- పరిగి లో భారీ ర్యాలీ - నిందితులను వెంటనే శిక్షించాలి**
**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహెమూద్ అలీ**

**ఏప్రిల్ 26 పరిగి :** పట్టణంలో పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ, దోషులను వెంటనే శిక్షించాలని కోరుతూ పరిగి ముస్లిం మత పెద్దల కమిటీ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని జామియా మస్జిద్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు.మృతులకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..అనంతరం పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహెమూద్ అలీ, మాట్లాడుతూ..శాంతియుతమైన వాతావరణం కలిగిన కాశ్మీరులోనే కాకుండా దేశంలో




ఉగ్రవాదులు మతాల మధ్య చిచ్చు రేపడమే లక్ష్యంగా ఈ దుశ్చర్య కు పాల్పడినట్లు తెలిపారు.అన్ని మతాల వారు అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండడం తీవ్రవాదులకు నచ్చక ఈ అరాచకానికి పాల్పడుతు న్నారని ఆయన మండి పడ్డారు.ఈ దుర్ఘటనలో చనిపోయిన అమాయకుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. కాశ్మీరులో పర్యాటకులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి ఘటనలు పునావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి మస్జిద్ కమీటి ప్రెసిడెంట్ అబ్దుల్ మోయిజ్, వైస్ ప్రెసిడెంట్ సమీ పటేల్, ట్రెజరర్ పాషాబాయ్, మాజీ కైన్సలర్లు మీర్ తాహేర్ అలి, మునీర్, సయ్యద్ అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆర్థిక అభివృద్ధికి
## కొనుగోలు కేంద్రాలు తోడ్పాటు

**శంకరంపేట ఏప్రిల్ 26** రైతుల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యంగా పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేది ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలని పెద్ద శంకరంపేట పిఏసిఎస్ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి అన్నారు శుక్రవారం పెద్ద శంకరంపేట మండలం చీలపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారుఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు గిట్టుబాటు ధరను అందించి పంటలను కొనుగోలు చేస్తామని దొడ్డు రకం వడ్లకి ప్రభుత్వ మద్దతు ధర.2320/మరియు జొన్నలకు 3371 రూపాయలతో కొనుగోలు చేస్తామని



పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ నారాయణ గౌడ్ దాచ సంగమేశ్వర్ పెరుమాండ్లు గౌడ్ పిఏసిఎస్ సీఈవో రవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# గాగిల్లాపూర్ లో వ్యవసాయ కళాశాల స్థాపనకు స్థల పరిశీలన

**శంకరపట్నం/ ఏప్రిల్ 25** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయతలపెట్టిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన చేశారు. కళాశాలకు కేటాయించిన స్థలం చుట్టూ తిరిగి ఎక్కడెక్కడా భవన నిర్మాణాలు చేపట్టాలో, ఎక్కడెక్కడ ఎలాంటి వసతులు కల్పించాలనే విషయమై చర్చించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలకు పాలనాపరమైన అనుమతులు లభించాయని, మే మాసంలో భూమి పూజ చేసేలా భవన నిర్మాణాల పనులు చేపట్టేందుకు వెంటనే టెండర్లు పిలిచి వెనువెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అంతే కాకుండా నిర్దేశిత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి కి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృతజ్ఞతులు తెలిపారు.బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ లో వ్యవసాయ కళాశాల స్థాపనకు దాదాపు వంద ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో కళాశాల భవనాలు, భవన సముదాయాలు నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, భవన నిర్మాణాలకు తొలి విడతగా రూ.47 కోట్ల రూపాయలు మంజూరు చేయనున్నది. గతంలో 2023-24 విద్యా సంవత్సరంలో సిద్ధిపేట డిగ్రీ కాలేజీలో నాలుగేళ్ల బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ప్రారంభించారు.



ఆ తర్వాత అక్కడే అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ కింద మరో కాలేజీ మంజూరు కావడంతో, దాన్ని జగిత్యాలలోని సాంఘిక సంక్షేమ మహిళా కాలేజీకి మార్చారు. ఈ కళాశాలను కోరుట్లలోని ప్రభుత్వ భవనంలో కొనసాగించారు. అయితే అప్పటి ప్రభుత్వం వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిందే తప్ప దానికి యూనివర్సిటీ గుర్తింపును కల్పించే విషయాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కళాశాలకు యూనివర్సిటీ గుర్తింపు లేక, ఏ యూనివర్సిటీ అటానమస్ కింద పరీక్షలు రాయాలో తెలియని సందిగ్ధంలో విద్యార్థులు కొట్టుమిట్టాడే వారు. ఇలాంటి తరుణంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ మహిళా కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను గురుకులాల కార్యదర్శి అలగు వర్షిణి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయన చొరవ తీసుకొని కమిటీ వేసి వ్యవసాయ కళాశాలకు కాలేజీ గుర్తింపునకు అవసరమైన అన్ని



చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కమిటీ సిఫారసుల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటీఎస్ఏయూ) ఈ కళాశాలకు గుర్తింపు ఇచ్చింది. ఈ క్రమంలోనే కోరుట్లలో కొనసాగుతున్న వ్యవసాయ కళాశాలను మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు బెజ్జంకి మండలానికి తరలించిన విషయం తెలిసిందే. ఈ స్థల పరిశీలనలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులుచెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైరి సంతోష్,నర్సయ్య, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ వాకర్స్ ఔదార్యం.



**బత్తిని మహేష్ కుటుంబానికి 25వేలు అందజేత**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 25 :** సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కాగా బత్తిని మహేష్ కుటుంబం బజారున పడకూడదన్నలక్ష్యంతో సుల్తానాబాద్ వాకర్స్ తమ ఔదార్యాన్ని చాటి చెప్పి, బత్తిని మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 25 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండునుశుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్, చొప్పరి సుమన్, రిటైర్డ్ హెచ్ఎం రాజేంద్ర ప్రసాద్, మల్లేశం, ఉల్లంగుల శ్రీనివాస్, కొలిపాక రవీందర్, కందు నూరి కుమార్, కామని వెంకటేష్, నిట్టూరి శ్రీనివాస్, రామకృష్ణ, వేణు, ఎలిగేటి రమేష్, స్వామి, జాన్సీ, పరుశరాములు, దూడం లింగమూర్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**సుల్తానాబాద్, ఏప్రిల్ 25 :** పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీ ధర్మశాస్త్ర గోశాల, హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.మృతులకు సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా బిజెపి కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ మంగళవారం పహల్గాం లో హిందూ పర్యటకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, మనదేశంలో ఉంటూ సంఘవిద్రోహ చర్యలకు పాల్పడేవారికి భారత దేశంలో ఉండే అర్హత లేదని అన్నారు. హిందువులందరూ ఏకధాటిపైకి వచ్చి సమస్యను పరిష్కరించుకోవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర గోశాల అధ్యక్షులు బండారి సూర్య,బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, తుమ్మ రాజ్ కుమార్, గుండ రవీందర్,పెదోట పృథ్వీరాజ్, సంపత్, చందు, ఎల్లంకి రాజన్న, ప్రణయ్ , రాకేష్, వంశీ , శ్రీనివాస్ , శ్రీకాంత్ ,నిశాంత్, క్రాంతి, భాగ్యలక్ష్మి, రమాదేవి, కళావతి ,అలేఖ్య ,అఖిల, సృజన, స్పందన, పూజిత, హిందూ వాహిని ఉయ్యకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి జూనియర్ బాల, బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల మైదానంలో ఈనెల 27 ఆదివారం సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల,బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహిస్తు న్నట్లు అసోసియేషన్ కార్యదర్శి భాష బోయిన వాసు తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారు లు ఉదయం 9 గంటలకు హాజరుకావాల ని,క్రీడాకారులు 1-1-2008 నుండి 31-12-2010 మధ్య జన్మించిన వారై ఉండాలని అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు మే నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జగిత్యాల జిల్లా స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.



# కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం
## నివాళి అర్పించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్గా, ముఖ్యంగా పిఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఆయన పోషించిన పాత్ర దేశం మరిచిపోదని సిఎం పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్యూ వైస్ ఛాన్సలర్గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా అనేక పదవుల్లో విశేష సేవలు అందించిన డాక్టర్ కస్తూరి రంగన్ మృతి దేశానికి లోటని, ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని సిఎం రేవంత్ ప్రార్థించారు. వారి కుటు-ంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతిని తెలియజేశారు.

# గులాబీ పండుగను విజయవంతం చేయాలి



**రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ఏప్రిల్ 25:**ఈ నెల 27 వ తేదిన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే 25 వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేయాలని గులాబీ జెండాను గుండెకు హత్తుకుందామని,ఊరు, వాడా ఉప్పెనలా కదిలి ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దామని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్క్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానాన్ని రజతోత్సవ సభలో చర్చించచండం జరుగుతుందని కనీవినీ ఎరుగని రీతిలో పండగ వాతావరణంలో కుంభమేళా తరహాలో కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది,ఈ సభకు తరలి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్న సమయంలో బషీర్బాగ్లో రైతుల మృతికి నిరసనగా ఆనాడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్న కెసిఆర్ తన పదవికి రాజీనామా చేసి, పార్టీ ని స్థాపించి 14 ఎళ్ల అలుపెరని పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి నెంబర్ వన్ గా నిలిచింది అని ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందన్నారు. పదేళ్ల ప్రగతి ప్రస్థానం వెనక్కి పోయిందని తెలంగాణ ప్రజలు దిగాలు పడుతున్నారని, అని కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని తెలంగాణ ప్రజలంతా కోరుతున్నట్టు ఆయన తెలిపారు. రామగుండం నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్మికులు అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, రవీందర్, శ్రీనివాస్, కృష్ణవేణి, శ్రీనివాస్, జనగామ కవితా, సరోజిని,తోట వేణు, శ్రీనివాస్ ,అచ్చవేణు,తిరుపతి, శ్రావణ్, వెంకటేష్ , జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న
# ఓపెన్ స్కూల్ పరీక్షలు

**పెద్దపల్లి ప్రతినిధి,ఏప్రిల్ 25 :**జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్ లలో ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి %ం% ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని , ఎస్.ఎస్.సి కు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్ కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 2 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా ఒక్క విద్యార్థి హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 496 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 444 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9teluguday

# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశతృవుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్య్ర సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్య్ర సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా..



మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైపుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్‌ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

---

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

- పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు
- హాఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్25:** కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ వివానాలు పాల్గొన్నాయి.



---



# ఉపప్రధాని ఇషాక్‌దార్ వ్యాఖ్యలు అమానుషం

- టెర్రరిజాన్ని పోషించేదిగా ఉన్నాయి
- క్రికెటర్ డానిష్ కనేరియా పోస్ట్

**న్యూఢిల్లీ,ఏప్రిల్25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్య్ర సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు- అయిందని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు. నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతికోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రధాని షరీఫ్‌కు వాస్తవం తెలుసంటూ వ్యాఖ్యానించాడు.

# ప్రజా సమస్యలను పరిష్కరింపచేస్తాం... తోట సీతారామలక్ష్మి....



,భీమవరం: భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతా రామలక్ష్మి స్థానిక ప్రజా సమ స్యలపై ప్రజల నుండి వినతి పత్రా లు స్వీకరించారు. ఈ సందర్భంగా తోట సీతారామ లక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షు లు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవ ర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలు టిడిపి ఇన్చార్జ్లు ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పై వినతలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపి వారి సమస్యలకు పరిష్కరించ నున్నామని తెలిపారు. అపరిష్కృత సమస్యలపై స్థానిక కేంద్రమంత్రి వర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు ఎన్డీఏ కూటమి నాయకులతో చర్చించి సమన్వయంతో వారి సమ స్యల పరిష్కారానికి నియోజ కవర్గ అభివృద్ధికి కృషి చేస్తా మన్నారు. ఈకార్యక్రమంలో భీమవరం పట్టణ టిడిపి అధ్య క్ష కార్యదర్శు లు ఇందుకూరి సుబ్రహ్మణ్యఆరాజు గూడూరి సుబ్బారావు రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ టిడిపి నాయకులు చల్లబో యిన సుబ్బారావు పాలా శ్రీరామదాసు కోళ్ల నాగబాబు నేదునూరి గంగాధర్ బండి రాజేష్ వేలూరి శ్రీధర్ చల్లబో యిన జయరాజ్ గాదిరాజు నారాయణరాజు కోరిపల్లి శ్రీనివాసరావు చించినాడ ప్రసాద్ కంబాల జగదీష్ చించినాడ శ్రీనివాస్ స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

# బాల త్రిపుర సుందరి అమ్మవారికి 250 గ్రాముల వెండి అందజేత....



భీమవరం : భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి పీఠానికి దాతలు250 గ్రాముల వెండిని విరాళాలు అందించారు. గురు వారం పట్టణానికి చెందిన కూనపరెడ్డి హృషికేష్, పూర్ణకళ దంపతులు 250 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి దాతలకు అమ్మవారి చిత్రపటాన్నిఅందించి సత్కరించారు. అమ్మవారి వెండి పీఠానికి దాతలు ముందుకు వచ్చిన విరాళాలు అందిస్తున్నారని వారికి ఆల య కమిటీ తరుపున కృత జ్ఞతలు తెలుతున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

# బ్రహ్మోత్సవాల్లో ద్వాత్రింశత్ వార శ్రీసూక్త సహిత అష్టలక్ష్మి హవనం.....



,భీమవరం:భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శు క్రవారం ద్వాత్రిం శత్ వార శ్రీసూక్త సహిత అష్టలక్ష్మి హవనం సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. అధ్య క్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో ఏడిద త్రిమూర్తు లు, శేష వరహాలక్ష్మీ దంపతు లు, నిమ్మల రాంబాబు, భువన దంపతులు, కొండపల్లి మోహ న్ కుమార్, ఊహా శ్రీలక్ష్మీ దంప తులచే అర్చకులు శ్రీనివాస చార్యులు శ్రీవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా శ్రీవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం వేద మంత్రాలతో ద్వాత్రింశత్ వార శ్రీసూక్త సహిత అష్టలక్ష్మి హవనం నిర్వహించారు. వందలాది మంది మహిళలు కార్యక్ర మంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం లో మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపడకల రామారావు, జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, మామిడిశెట్టి జయ కుమార్, కట్టా లక్ష్మణ స్వామి, ప్రగాఢ సుబ్బారావు పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి బ్యాగులు,వాటర్ బాటిల్స్, క్యాప్ లు అందించిన పల్నాడు జిల్లా ఎస్పీ

**కంచి శ్రీనివాసరావు**



నరసరావుపేట: పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఏ ఎన్ ఎస్ నందు పనిచేయుచున్న పోలీస్ సిబ్బందికి బ్యాగులు,వాటర్ బాటిల్స్, క్యాప్ లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పి (అడ్మిన్) జే.వి సంతోష్ , అదనపు ఎస్పి (ఏ ఆర్) సత్తిరాజు నరసరావుపేట డిఎస్పికె నాగేశ్వరరావు సత్తెనపల్లి డిఎస్పి ఎం హనుమంతరావు , ఏ ఎన్ ఎస్ ఆర్ ఐ యువరాజు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడులను ఖండిస్తున్నాం .. స్వచ్ఛంద సంస్థ సభ్యులు....



భీమవరం :పహల్ గామ్ లో ఉగ్రవాదుల దాడు లను ఖండిస్తు న్నామని స్వచ్ఛంద సంస్థ సభ్యులు అన్నారు. భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో స్వచ్ఛంద సంస్థలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఉగ్రవాదుల దాడుల మరణించిన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి,ఛాంబర్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ సమగ్రతను ఏ ఒక్కరు దెబ్బతీయలేరని, ఉగ్రవాది దాడిలో మరణించిన వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. కేజీఆర్ఎల్ కళాశాల సంయుక్త కార్యదర్శి అరేటి ప్రకాష్,బిజెపి నాయకులు అరసవల్లి సుబ్రమణ్యం,ఇంటి సత్య నారాయణ, కలిగొట్ల గోపాల శర్మ, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా ఏ వీరయ్య, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదులు అమాయకులైన పర్యాటకు లను చంపడం దుర్మార్గమని అన్నారు.కార్యక్రమంలో కార్తీక్,దూలం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- విపక్షం చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మకుండా చూడాల్సిన బాద్యత పసుపు సైనికులదే: ప్రత్తిపాటి**
**- భవిష్యత్ కు గ్యారంటీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన క్లస్టర్ ఇన్ ఛార్జ్ లకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించిన ప్రత్తిపాటి**





చిలకలూరిపేట:ఎన్నికలకు ముందు ఎంత కసితో పనిచేశారో, ఇప్పుడూ ప్రభుత్వం తరుపున ప్రజలకోసం అంతే కసిగా పనిచేయాలని,ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా టీడీపీసైనికులు వ్యవహరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన పలువురు క్లస్టర్ ఇన్ ఛార్జ్లకు ప్రత్తిపాటి శుక్రవారం ప్రశంసాపత్రాలు అందించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఇన్ ఛార్జ్ ల పనితీరును మెచ్చుకున్న ప్రత్తిపాటి, వారిని భుజం తట్టి అభినందించారు.పార్టీ మేనిఫెస్టోను,విధివిధానాలను ప్రజలకు పరిచయం చేయడంలో ఎంత ఉత్సాహంగా పనిచేశారో, అంతకు రెట్టింపు ఉత్సాహంతో భవిష్యత్ లో పార్టీ శ్రేణులు పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. మన ఎదుగుదలను, ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేని విపక్షం, ఆ పార్టీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు విశ్వసించకుండా వారికి వాస్తవాలు తెలియచేయాల్సిన బాధ్యత పసుపు సైనికులపైనే ఉందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నిరంతరం ప్రజల్లో ఉండేవారికే పార్టీ అధినాయకత్వం సరైన గుర్తింపునిస్తుందనే వాస్తవాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో 12 మంది క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు ప్రత్తిపాటి చేతులమీదుగా ప్రశంసాపత్రాలు స్వీకరించి, తమ అభిప్రాయాలను ఆయనతో పంచుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, మద్దిబోయిన శివ , ముల్లా కరిముల్లా, గంజి శ్రీనివాసరావు, జ్ఞాన్ రెడ్డి, మురకొండ మల్లిబాబు, వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం మరింత పెరగాలి...



భీమవరం: సాంప్రదాయేతర ఇంధన వనరులు ఉపయోగం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉం దని, అందుకు తగిలి విధంగా ప్రాజెక్టులు రూపొందించాలని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు.కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు శుక్రవారం ట్రిబుల్ ఈఈ మెషిన్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ ఎక్స్పో లో పలు ప్రాజెక్టులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు తో కలిసి పరిశీలించారు. సోలార్ ఎనర్జీ ఇన్వర్టర్ లు ద్వారా స్టోర్ చేసి వాటిని ఏ విధంగా వినియోగంలోకి తీసుకురావచ్చు అనే అంశంపై విద్యార్థులు రూపొందించిన" సోలార్ బేస్డ్ హై బ్రిడ్జ్ ఇన్వర్టర్ ఫేసింగ్ మెట్ ల్యాబ్" పేరిట ఫైనలియర్ విద్యార్థిని ఎం లలితా శ్రీ జై దీపిక, ఎస్ మనోజ్ఞ, ఎం లోహిత, కే వేణు వందన, ఎం ప్రవీణ్ కుమార్ రూపొందించిన ప్రాజెక్టును పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులను డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు అభినందించారు. మరి కొంతమంది విద్యార్థులు సోలార్ పవర్ తో కారు స్టార్ట్ చేసి తర్వాత ఆటోమేటిక్ గా ఇన్వర్టర్ బ్యాటరీ తో కారు నడపవచ్చు అంటున్నారు. ఇటువంటి అంశాలు ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సహాయంతో విద్యార్థుల రూపొందించిన సుమారు 39 ప్రాజెక్టులు బావి అవసరాలు తీర్చే విధంగా విద్యార్థులు వినూత్న ఆలోచనలతో వీటిని రూపొందించారు. సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ ప్రాజెక్టు ఎక్స్పోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ బి హెచ్ ఆర్ కే వర్మ మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రాజెక్టులు రూపొందించి వాటిని ప్రదర్శించటం వలన, ఉన్నత మైన అవకాశాలు పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్యామ్ నరేష్ మాట్లాడుతూ మంచి ప్రాజెక్టులు చేపట్టిన విద్యార్థులకు సంబంధిత కోర్ గ్రూపులో కూడా గతంలో చాలా ఉద్యోగ అవకాశాలు లభించాయని వెల్లడించారు. అందువల్లే ప్రతి ఏడాది ప్రాజెక్టు ఎక్స్పోకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

# నాటికలను బ్రతికించుకుందాం....

**నాటకాలతోనే సమాజ మార్పు...జాతీయస్థాయి నాటికల పోటీలను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ నాగరాణి.... సినీనటులు రావు రమేష్ కు ఆత్మీయ చైతన్య పురస్కారం, రచయిత మిశ్రో కు చుక్కన రంగస్థల చైతన్య పురస్కారం, రంగస్థల నటీమణి మణి బాలకు పెనుబోతుల రంగస్థల చైతన్య పురస్కారం....**



,భీమవరం :నాటికలను బ్రతికించుకుందా మని, నాటకాలతోనే సమాజ మార్పు వస్తుందని పలువురు వక్తలు అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల గన్నా బత్తుల క్రీడా మైదానంలో చైత న్య భారతి 18వ జాతీయ స్థాయి సాంఘిక నాటికల పోటీలను డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, సినీ నటులు రావు రమేష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు.డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లా డుతూ కళలను ఆధారిం చాలంటే అప్పట్లో రాజులు ఉండేవారని, ఇప్పుడూ ప్రభుత్వాలు చేస్తున్నాయని, కానీప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని,నాటక రంగానికి ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. నాటక రంగానికి ఆదరణ తగ్గుతుం దని, నాటక రంగాన్ని బ్రతికిం చుకుందామని అన్నారు. సిని మా ప్రపంచంలో నాటక రంగాలు కొట్టుకుపోతున్నా యని, అయిన నాటక రంగాన్ని బ్రతికిస్తూ ఇటువంటి జాతీ యస్థాయి నాటక పోటీలను నిర్వహించడం అభినంద నీయమన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డిటిటల్ కాలంలో కూడా నాటక రంగాన్ని రక్షించడం గొప్ప విశేషమని, ప్రజా చైతన్యానికి ప్రామాణికంగా నిలిచేవి నాటిక లేనని అన్నారు. నాటికల వైభవాన్ని తీసుకురావడానికి ఈ పోటీలను గత 17 ఏళ్లుగా నిర్వహించడం అభినందనీ యమన్నారు.చైతన్య భారతి నాటక పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈనెల 27 వరకు జరుగుతాయని,4 రోజుల్లో 9 నాటికలను ప్రదరిస్తున్నామని అన్నారు. అనంతరం సినీ నటులు రావు రమేష్ కు ఆత్మీయ చైతన్య పురస్కారం, రంగస్థల నటులు రచయిత మిశ్రోకు చుక్కన సత్యనారాయణ రాజు రంగస్థల చైతన్య పురస్కారం, రంగస్థల నటీమణి మణిబాల కు పెనుబోతుల శేషగిరిరావు హార్దిక చైతన్య పురస్కారాలతో సత్కరించారు. అనంతరం కళా నికేతన్ కత్రపాడు వారిచే "కిడ్నాప్, మైత్రి కళా నిలయం హైదరాబాద్ వారిచే బ్రహ్మ స్వరూపం నాటకాలు అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డిఎన్నార్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహరాజు, చిలుకూరి నరసింహరాజు, మంతెన రామ్ కుమార్ రాజు, పిఆర్వో భట్టిప్రోలు శ్రీనివాస్, నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, పేరిచర్ల లక్ష్మణ వర్మ, బోండా రాం బాబు,కాట్రెడ్డిసత్యనారాయణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, పెన్నడ శ్రీను తది తరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి నిధులు అడ్డుకోవడం బాధాకరం

**ఎం మల్లికార్జున సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు**



డి హిరేహాల్:అనంతపురం జిల్లాలోని పేదల వర ప్రధానిగా ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం బాధాకరమని సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఎం మల్లికార్జున అన్నారు.ఆర్ డి టి సంస్థ 1969 నుంచి కరువు పిడతమైన అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజనులకు తిండి విద్య వైద్యం ఆటల పోటీలు క్రీడాకారులుగా పిల్లల టాలెంట్ను గుర్తించి వారి అభివృద్ధి కోసం శిక్షణలో ఉన్నత విద్య మహిళలు వికలాంగుల అభివృద్ధికి ఎన్నో సేవలు చేస్తుందన్నారు.బత్తలపల్లి కళ్యాణదుర్గం కనేకల్లు మండలాల్లో ఆసుపత్రులు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. ఇలాంటి సంస్థకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యువల్ చేయకుండా నిలిపివేయడం అంటే పేదల అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు.బిజెపి ప్రభుత్వం కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు ముస్లింలు క్రైస్తవులు స్వచ్ఛంద సంస్థలపై పెద్ద ఎత్తున దాడులు చేస్తున్నారు. ఆర్ డి టి( ఎఫ్ సి ఆర్ ఏ) ను పునరుద్దించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న ఆదివారం ఏపీ పెన్షనర్స్ భవన్ లో రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి ప్రజా దళిత రైతు కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు మేధావులు హాజరై తమ విలువైన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

# ఉగ్రదాడి లో ప్రాణాలు కోల్పోయిన చంద్రమోళి కి నివాళులు అర్పించిన ముస్లిం సోదరులు



గోపాలపట్నం:: ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పో యిన విశాఖ వాస్తవ్యులు చంద్రమౌళి కి నివాళులు అర్పిస్తూ పశ్చిమ నియోజ కవర్గం గోపాలపట్నం దరి కొత్తపాలెంలొ ముస్లిం సోదరు లు బారి ర్యాలీ నిర్వహించారు, కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు,ర్యాలీని కొత్త పాలెం మసీదు దగ్గర నుంచి అండర్ పాస్ వె వరకు నిర్వహించారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గుడ్డ సంచులను వాడటం ప్రతిఒక్కరి నైతిక బాధ్యత....



,భీమవరం :ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గుడ్డ సంచులను వాడటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటే శ్వరరావు అన్నారు.శ్రీ విజ్ఞానవేదిక, భీమవరం పురపాలక సంఘం ఆధ్వ ర్యంలో భీమవరం వీరమ్మ పార్క్ సెంటర్లో ప్లాస్టిక్ నిషేధ ప్రచార ర్యాలీ, ప్రతిజ్ఞ, ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ నిషేధ కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూపట్టణంలో ఇప్పటికే దుకాణాల్లో తనిఖీలు చేపట్టామని,దొరికిన వారికి హెచ్చరికలు కూడా జారీ చేశామని, ఇక నుంచి జరిమానాలు తప్పవని అన్నారు. ప్రతి ఒక్కరూ బయటికి వెళ్లేటప్పుడు ఖచ్చితంగా గుడ్డ సంచులను తీసుకుని వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో విద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ లక్ష్మీ భవానీ, ఉపాధ్యాయులు శ్రీదేవి, మాణిక్యాంబ, రాణి, రాట్నల శ్రీనివాస్, మాదాసు బాబీ, మడిపల్లి ఈశ్వర్, వార్డు సెక్రటరీలు పాల్గొన్నారు.

# నాగేశ్వరరావు ఇంటిపై గన్నాబత్తుల పుల్లారావు కుటుంబంకుల దాడి....

**పెద్దమనుషుల అనుమతితో సర్వే చేయించి పాతిన "మొక్కు"లను పీకి వేసిన పుల్లారావు....**
**గ్రామ పెద్దల సమక్షంలో పాతిన మొక్కులను దౌర్జన్యం తో పీకి పారేసిన పుల్లారావు....**
**న్యాయం చేయమని అధికారులను వేడుకుంటున్న తణుకుల నాగేశ్వరరావు...**



మొగల్తూరు:మొగల్తూరు మండలం కాళీపట్నం ఈస్ట్ పంచాయితీలో జరుగుతున్న సరిహద్దుల గొడవ నిమిత్తం ఏప్రిల్ 7వ తారీకున 3 పంచాయితీల పెద్దలు తీర్మానం చేసి "మొక్కు"లు పాతారు. మళ్ళీ ఏప్రిల్ 16న అదే పెద్ద మను షులు వచ్చి సరిహద్దులు విడగొడుతుంటే గన్న బత్తుల పుల్లారావు వారి కుటుంబ సభ్యులు అడ్డగించి వారిని దూషించారు. ఏప్రిల్ 24వ తేదీ అర్ధరాత్రి సమయంలో పెద్ద మనుషులచే పాత బడిన గన్నాబత్తుల పుల్లారావు వారి కుటుంబసభ్యులు మొక్కు"లు తీసేసారు. కావున తణుకుల నాగేశ్వరరావు న్యాయబద్ధంగా గవర్నమెంట్ సర్వే జరి పించి మా స్థలాన్ని మాకు ఇప్పించి న్యాయం జరిపించవలసిందిగా కోరుకుంటున్నాము అని తెలియజేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు


## సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె




బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

# హిట్-3 పెద్దలకు మాత్రమే




నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్దంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కవ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు- నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు-కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.




# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెరట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మో హన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి




వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు-, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు- మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నిం టినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి.

# సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని



అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట.

# అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!



అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు -బాహుబలి 2- రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్టూడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861